
# కొమరోలులో ఏపీఎం కుర్చీ ఖాళీతో ఇబ్బందులు పడుతున్న మహిళలు



**కొమరోలు వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న పాండురంగ ప్రసాద్ కృష్ణా జిల్లాకు బదిలీ.**

**ఒంగోలు విలువ కార్యాలయంలో పనిచేస్తున్న ఆశాలత ను కొమరోలు ఏపిఎంగా నియామకం**

**దీర్ఘకాలిక మెడికల్ ఈ పై వెళ్లిన ఆశాలత**

**ఏపీఎం కుర్చీ ఖాళీతో ఇబ్బందులు పడుతున్న పొదుపు సంఘాల మహిళలు.**

**రెండు క్లస్టర్లలో సిసి పోస్టులు కూడా ఖాళీ.**

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

కొమరోలు లోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం కుర్చీ గత 15 రోజులుగా ఖాళీగా ఉంటున్నది. దీనితో మండలంలోని పొదుపు సంఘాల మహిళలు, గ్రామైక్య సంఘం అధ్యక్షులు ,వివో ఏలు ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే ...కొమరోలు లోని వెలుగు కార్యాలయంలో ఏపీఎం గా పనిచేస్తున్న పాండురంగ ప్రసాద్ ను ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా కృష్ణా జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఒంగోలు లోని వెలుగు కార్యాలయంలో ఏపీఎంగా పనిచేస్తున్న ఆశలతను నియమించారు. ఆ మేరకు ఆమె సెప్టెంబర్ 23వ తేదీన కొమరోలు ఏపిఎంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆశాలత ఈ నెల 13వ తేదీ నుంచి మెడికల్ లీవ్ పై వెళ్లారు. మూడు మాసాల పాటు మెడికల్ పెట్టినట్లు కార్యాలయ సిబ్బంది చెప్పారు. వెలుగు కార్యాలయంలో ప్రధాన ఏపీఎం కుర్చీ గత 15 రోజులుగా ఖాళీగా ఉంటున్నందువల్ల కార్యాలయానికి వచ్చే పొదుపు సంఘాల మహిళలు, గ్రూప్ లీడర్లు, గ్రామ ఐక్య సంఘం అధ్యక్షులు ,వివో ఏలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే మెడికల్ లీవ్ పై వెళ్లిన ఆశలత స్థానాన్ని మరొకరికి ఇన్చార్జిగా ఇవ్వకపోవడంతో మహిళలు అసౌకర్యం గురవుతున్నారు. అంతేకాక కొమరోలు మండలంలో కొమరోలు, రాజుపాలెం ,తాటిచెర్ల ,రెడ్డి చర్ల క్లస్టర్లు ఉన్నాయి. వాటిల్లో కొమరోలు క్లస్టర్ సీసీగా జక్కుల స్వప్న కొనసాగుతుండగా తాటిచెర్ల సీసీగా పనిచేస్తున్న దేవదానం ను కంభంకు బదిలీ చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా కొమరోలు మండలానికి రాచర్ల వెలుగు కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్న వై.మోషను కొమరోలు కు బదిలీ చేయగా ఆయనకు రాజుపాలెం క్లస్టర్ కేటాయించారు .దీనితో మండలంలోని తాటిచెర్ల, రెడ్డిచర్ల క్లస్టర్లకు సీసీ పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి .ఆ కారణంగా రెడ్డి చర్ల, తాటిచెర్ల క్లస్టర్ల పరిధిలోని పొదుపు సంఘాల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. కావున కొమరోలు వెలుగు కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఏపిఎం పోస్టుకు మరో ఏపీఎంను నియమించాలని ,లేదా మరొకరిని ఇన్చార్జిగా నియమించాలని, అలాగే ఖాళీగా ఉన్న రెండు క్లస్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నారు. కొమరోలు వెలుగు కార్యాలయంలో ఖాళీగా ఉంటున్న ఏపీఎం కుర్చీ గురించి సోమవారం కొమరోలు విలువ కార్యాలయానికి వచ్చిన గిద్దలూరు ఏరియా కోఆర్డినేటర్ టి లక్ష్మిరెడ్డిని పెన్ పవర్ ప్రతినిధి ప్రశ్నించగా, కొమరోలు ఏపిఎంగా బాధ్యతలు చేపట్టిన ఆశాలత మెడికల్ లీవ్ పై వెళ్లారని, ఆమె స్థానంలో మరొకరిని ఇన్చార్జిగా త్వరలో నియమిస్తారని ఆయన చెప్పారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

## బాణాసంచా దుకాణాల్లో

# అనుమతులు తప్పనిసరి

**అనుమతులు లేకుండా, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలో టపాసులు కాల్చాలి -జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**


**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 28**




జిల్లాలో అక్రమంగా టపాసులు తయారు, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని,దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించి టపాసులు విక్రయించినా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు లైసెన్సు కల్గిన వారు,ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి ఉండాలని, బాణసంచాలు, పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదని,శాశ్వత,తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలని, బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోని విక్రయించుకోవాలన్నారు. షాపుల వద్ద మండే స్వభావం కల్గిన వస్తువులు ఉంచరాదని, నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని, ఆ పరిసరాల్లో ఏమి చేయాలో ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి. చిన్న పిల్లలను బాణా సంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచుకోరాదన్నారని, లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని, బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.టపాసుల స్టాల్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతర తనిఖీలు నిర్వహించి మతాబుల దుకాణాల వద్ద భద్రత చర్యలను ఎప్పటికపుడు పరిశీలన చేయాలని, ముందస్తు జాగ్రత్తలు వల్లనే ప్రమాదాలను నివారించగలమని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సాధ్యమైనంతవరకు కాలుష్యరహిత టపాసులనే కాల్చాలని, టపాసులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని, సిల్క్ వస్త్రాలు ధరించవద్దని, అదేవిధంగా ప్రజలకు, రోడ్డు వెంబడి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా టపాసులు కాల్చాలని తెలియజేశారు. ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101, పోలీస్ డయల్ 100/112 లకు లేదా పోలీస్ వాట్సఅప్ నెంబర్ 9121102266 లేదా స్థానిక పోలీసుల కు గాని తెలియ చెయ్యాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీసులకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలియచేసినారు.

# ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి -రెవెన్యూ శాఖలోనే ఎక్కువ అర్జీలు**






**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, బాధ్యతతో వ్యవహరించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్. గోపాల క్రిష్ణ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార పురోగతి, వివిధ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు, ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనుల పురోగతి, జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణాల పురోగతిపై క్షేత్రస్థాయిలో ఎంపిడిఓలు, తహసీల్దార్లు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవెన్యూ అంశాలపై ఎక్కువ శాతంలో అర్జీలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా రెవిన్యూ,,భూ సర్వే సమస్యలపై అర్జీలు ప్రజల నుండి వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.అర్జీదారులను పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా సమస్యలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ అన్నారు. పరిష్కరించలేని సమస్యలను అర్జీలకు రాతపూర్వకంగా ఎండార్స్మెంట్ రూపంలో తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.ముఖ్యంగా రీ ఓపెన్ కేసులపై రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, డివిజనల్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ లో వున్న కోర్టు కేసులపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలోని వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులకు సంబంధించి పరిష్కారానికి ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించి టైమ్ బాండ్ కేసులు, డైరెక్షన్స్, ధిక్కార, రిట్ ఫిటీషన్స్ లపై ఆయా శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. రిట్ పిటీషన్లపై సరైన కౌంటర్లు ఫైల్ చేయాలన్నారు. ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల పరిష్కారంపై వారం వారం సమీక్షిస్తామన్నారు.లోకాయుక్త కేసులపై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు తో సమగ్రంగా కలెక్టర్ సమీక్షించారు.సంబంధిత కేసులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. రిట్ పీటీషన్స్ లో కోర్టు లు ఇచ్చిన ఆదేశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో కోర్టు ధిక్కరణ నమోదు అయ్యే అవకాశం ఉంటుందన్నారు.అటువంటి పరిస్థితి రాకుండా అధికారులు ముందుగానే తీసుకున్న చర్యలపై నివేదికను సదరు కోర్టు కు సమర్పించాలన్నారు. కోర్టు ధిక్కరణ కేసుల్లో ఎటువంటి జాప్యం లేకుండా వకాల్తా సమర్పించాలన్నారు.

జిల్లా కలెక్టర్ పెన్షన్స్ పంపిణీ గురించి సమీక్షిస్తూ, 31వ తేదీన దీపావళి పండుగ నేపథ్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి సంబంధించిన నగదును ఈ నెల 30వ తేదీనే ముందస్తుగానే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకోవాలన్నారు.ఒకటో తేదీన ఉదయం ఐదు గంటలకి లబ్ధిదారులకు సచివాలయాల సిబ్బంది పింఛన్ నగదు పంపిణీ చేయాలన్నారు. ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా పెన్షన్స్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారంపాండ్ నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. జిల్లా లో 33 వేల ఇంకుడు గుంతల నిర్మాణాలు, 7,200 ఫారంపాండ్ నిర్మాణాలు, 1,056 రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ నిర్మాణాలకు సంబంధించి లక్ష్యం మేరకు యూనిట్స్ ను అనుమతులు తీసుకోవడం, తీసుకున్న అనుమతులకు సంబంధించి యూనిట్స్ ను గ్రౌండింగ్ చేయడం, గ్రౌండింగ్ చేసిన యూనిట్స్ ను పూర్తీ చేయడం చేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. ప్రతి గ్రామంలో పల్లెవనం నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా 25 సెంట్స్ నుండి ఒక ఎకరా ప్రభుత్వ స్థలం ను గుర్తించి మండలానికి ఒక ప్రతిపాదన పంపాలని ఆదేశించగా ఇప్పటి వరకు 15 మండలాల నుండి ప్రతిపాదనలు రావడం జరిగిందని, మిగిలిన మండలాల అధికారులు కూడా ప్రతి పాదనలు పంపాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు.జిల్లాలో గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసి రానున్న మార్చి నాటికి ఇంటి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్,అధికారులను ఆదేశించారు. ఇంటి పనులు ప్రారంభించిన ప్రతిచోట తప్పనిసరిగా మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు,ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ లోకేశ్వర రావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, పిడి హౌసింగ్ శ్రీనివాస రావు, సిపిఓ వేంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ డి డి లక్ష్మా నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పన అధికారి భరద్వాజ్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల తదితరులు పాల్గొన్నారు , క్షేత్ర స్థాయి నుండి రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎంపి డి ఓ లు, తహసీల్దార్లు, సంబంధింత శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక కారణాల వలన నిలిచిపోయిన మీకోసం కార్యక్రమం

**తిరుగు ముఖం పట్టిన మండల స్థాయి అధికారులు.**

**అర్జీలు సమర్పించేందుకు ఉత్సాహం చూపని అర్జీదారులు.**

**రాష్ట్రవ్యాప్తంగా సర్వర్లు పనిచేయలేదు - తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది.**




**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

సర్వర్లు మొరాయించటంతో కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించవలసిన మీకోసం కార్యక్రమం రద్దయింది. తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం మీకోసం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా జిల్లా స్థాయి అధికారుల సమావేశాన్ని మండల స్థాయి అధికారులు వి.సీల ద్వారా వీక్షిస్తున్నారు. ఆ సందర్భంగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా అర్జీలు సమర్పించి వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేసేవారు. అయితే ఈనెల 28వ తేదీ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించవలసి ఉన్న మీకోసం కార్యక్రమం సాంకేతిక కారణాల వలన నిర్వహించలేకపోయామని స్థానిక తహసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. మీకోసం కార్యక్రమానికి హాజరయ్యేందుకు తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన మండల స్థాయి అధికారులు కొద్దిసేపు వేచి ఉండి వీసీ పనిచేయకపోవడంతో వెను తిరిగి వెళ్లారు. అంతేకాక ప్రజలు కూడా మీసేవ కార్యక్రమానికి అర్జీలు సమర్పించేందుకు ఎవరూ రాలేదని కార్యాలయ సిబ్బంది చెప్పారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా సర్వర్లు పనిచేయలేదని దీనితో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విసి నిర్వహించలేకపోయారని సిబ్బంది చెప్పారు.

# హైవే నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు న్యాయం చేయండి

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 28:**



ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న నూతన హైవే 167బి కు ప్రభుత్వం భూ సేకరణ చేయడం జరిగింది. పట్టణానికి దగ్గరగా భూములు కలిగిన ఉన్న రైతులకు చెల్లించే నష్టపరిహారం విషయంలో రైతులకు అన్యాయం జరిగిందని, ప్రభుత్వం ఎకరాకు 25 లక్షలు మాత్రమే నష్టపరిహారం చెల్లించారని, కానీ అక్కడ బహిరంగ మార్కెట్లో భూమి విలువ సుమారు 75 లక్షలుగా ఉన్నదని దీనివలన భూమి కోల్పోయిన రైతులు న్యాయం చేయవలసిందిగా అర్జీలు రూపంలో మా దృష్టికి తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. తగు విచారణ జరిపి భూ సేకరణ విషయంలో, భూమి కోల్పోయిన రైతులకు నష్టం జరగకుండా న్యాయమైన పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని ఎమ్మెల్యే కోరారు.

## మేకను చుట్టేసిన భారీ కొండ చిలువ -మేక మృతి



**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 28**

త్రిపురాంతకం మండలం మిట్టపాలెం గ్రామంలో భారీ కొండ చిలువ కలకలం రేపింది. గ్రామంలో ఓట్ల చిన్న వెంకటేశ్వర్లు కంది చేను వద్ద మేక పిల్లను చుట్టేసింది. గొర్రెల కాపరి తేలుకుట్ల పెద్దనాగయ్య గమనించి స్నేక్ క్యాచర్ మల్లికార్జున సమాచారం ఇచ్చారు. అతను సంఘటన స్థలానికి చేరుకొని, భారీ కొండ చిలువను బంధించాడు. అనంతరం అడవిలో వదిలినట్లుగా తెలిపాడు. అయితే మేక మృతి చెందిందని కాపరి తెలిపాడు.

## అనుమతులు లేని టపాసుల దుకాణాలపై పోలీసుల దాడులు

**ఎస్ఐ. బి. నరసింహారావు**

***రూ. 3.75 లక్షల దీపావళి సామాగ్రి సీజ్***





**పెన్ పవర్, కంభం అక్టోబర్ 28**

అనుమతులు లేకుండా టపాసులు నిల్వచేసిన వారిపై దాడులు నిర్వహించినట్టు ఎస్సై నరసింహారావు తెలిపారు. కంభం పట్టణంలోని కందుల పురం సెంటర్ నందు ఒక రూములో అక్రమంగా నిల్వ ఉంచిన దీపావళి సామాగ్రిని రూ 3.75 లక్షల విలువగల సరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకున్నాం జరిగింది. ఎలాంటి లైసెన్స్ లేకపోయినా టపాసులు నిల్వ చేయడంపై దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకునడం జరిగింది. దీపావళి పండుగ సందర్భంగా అనేకమంది టపాసులు అనుమతులు లేకుండానే ఏర్పాటు చేస్తున్నారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలపై పోలీసులు కొరడా జులిపించడానికి సిద్ధమయ్యారు. కనీసం అధికారుల నుండి పర్మిషన్ పొందకుండా అమ్మకాలు చేస్తున్న పలు దుకాణాలకు హెచ్చరికలు జారి చేస్తున్నారు. బాణాసంచి నిల్వ ఉంచిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు .దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి





**దొనకొండ అక్టోబర్ 28 పెన్ పవర్**

మండలంలోని పెద్దగుడిపాడు గ్రామం ప్రజలు తాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు 2018 నుంచి ట్యాంక్ పాడై ఉంది ఎంతోమంది అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయింది తమ సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పోరాట పటిమ కలిగిన నేత లంకా దినకర్

### నా ఎదుగుదలకు ఒంగోలే దిక్సూచి

### నా శాఖ పనిని ఒంగోలు నుండి ప్రారంభిస్తాను

### ఆత్మీయుల మధ్య ఆత్మీయ సమావేశం







**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

ఏపీ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంక దినకర్ ఆత్మీయ సమావేశం ఒంగోలులోని ఏ వన్ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.

నా ఎదుగుదలకు ఒంగోలు ప్రాంతం దిక్సూచిలా ఉందని,ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చటంలో సఫలీకృతుడనైనానని ఏపీ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు.లంక దినకర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లా పాలకుల నిర్లక్ష్యానికి గురైందో, జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలంటే ఎటువంటి చర్యలు చేపట్టాలో, వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం చేర్చాల్సిన ఆవశ్యకతల గురించి వారు తయారు చేసిన విజన్ ప్రకాశం డాక్యుమెంటరీ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాకముందే రాష్ట్ర బిజెపి నాయకుల సహకారంతో కేంద్రంలోని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఎదుట 2024 ఆగస్టు 27న ఉంచామన్నారు.ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జరిగిన బడ్జెట్ సమావేశంలో కేంద్రం ప్రకాశంను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడమే కాకుండా, జిల్లా సమగ్ర అభివృద్ధికి తగిన నిధులు కేటాయించడంతో తన తొలి విజయం ప్రారంభమైందని ఆనందం వ్యక్తం చేశారు.దీని కారణంగా జిల్లాలోని కనిగిరి ప్రాంతంలో నిమ్జ్, దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్ తో పాటుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో రైల్వే లైన్ల అనుసంధానం పనులకు శ్రీకారం చుట్టినట్టు అయిందన్నారు.అభివృద్ధి పట్ల తనలోని లోతైన ఆలోచనలు, ఆచరణ పద్ధతులు గమనించిన చంద్రబాబు నాయుడు తనకు ఏపీ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ పదవి ఇచ్చారని తెలిపారు.తనకు జన్మనిచ్చిన ఒంగోలును మరవకుండా తనకు సంబంధించి ప్రతి అభివృద్ధి కార్యక్రమం ఒంగోలు నుండి ప్రారంభం అయ్యేలా తగు జాగ్రత్తలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.20 సూత్రాల పథకం అమలు అంటే రాష్ట్రంలోని ప్రభుత్వ అన్ని మంత్రిత్వ శాఖలతో కూడిన బాధ్యత అన్నారు .గ్రామీణ ప్రాంత అభివృద్ధి, యువత, మహిళల,విద్యార్థుల అభివృద్ధి ఈ శాఖలో ఉంటుందన్నారు.ఉపాధి నుండి, ఉద్యోగ అవకాశాలు రాబట్టేందుకు అన్ని అవకాశాలు ఈ శాఖలో ఉన్నాయన్నారు. జల జీవన్ మిషన్ ను గత వైసిపి ప్రభుత్వం ఎటువంటి నిధులు కేటాయించకుండా కేంద్ర నిధులను వాడి నిర్లక్ష్యం చేసిందన్నారు. అయితే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక అడుగు ముందుకు వేసి జల జీవన్ మిషను రాష్ట్రంలో అత్యధిక నిధులు కేంద్రం నుండి రాబట్టడమే కాకుండా ప్రతి గ్రామంలోని రక్షిత మంచి నీటి పథకం ఏర్పాటుతోపాటు ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. నాకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం తన ప్రతి అధికారాన్ని వినియోగిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, క్విజ్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఇంతింతై వటుడింతై అన్న తీరుగా లంక దినకర్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.దినకర్ లోని సూక్ష్మ బుద్ధి, లోతైన ఆలోచన తీరు, ఆలోచనలను అమలులో పెట్టే పద్ధతే అతనిని ఈ స్థాయికి తెచ్చిందని అభినందించారు. దినకర్ తనకు మంచి మిత్రుడు అన్నారు.జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ బిజెపి, టిడిపి, జనసేన పార్టీలకు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో శరవేగంగా పనిచేస్తుందన్నారు.ఏపీ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ గా ప్రకాశం జిల్లా వాసి లంక దినకర్ కు ఇవ్వటం ఆనందంగా ఉందన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఏర్పాటుతో రాష్ట్రానికి మంచి జరుగుతుందని చర్చించేవారని,ఉన్న అవకాశాలు, లోపాల గురించి ప్రతిరోజు చర్చించేవారని, దినకర్ లోతైన పరిశీలకుడని ఆ సమయంలోనే తెలిసిందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ మంచి పట్టున్న నాయకులకు బిజెపిలో ఎల్లప్పుడూ మంచి చేయూత ఉంటుందన్నారు. అందుకు నిదర్శనం దినకర్ అన్నారు. బాపట్ల జిల్లా బిజెపి ఇన్చార్జ్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దినకర్ మంచి చురుకైన ఆలోచనలు కలిగిన వ్యక్తి అన్నారు. తన ఆలోచనలు ఎల్లప్పుడూ అభివృద్ధివైపే ఉండటం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు.బిజెపి ఒంగోలు నియోజక వర్గం కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ దినకర్ తన ఆలోచనలను, ఆచరణలో పెట్టడం వల్లనే నేడు ఈ స్థాయికి ఎదిగారన్నారు. రవి ప్రియ మాల్ అధినేత, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ మాట్లాడుతూ దినకర్ తండ్రి బోసు తో తనకు మంచి సన్నిహిత సంబంధం ఉందన్నాడు. దినకర్ తన కళ్ళ ముందే ఎదిగిన గొప్ప నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నాగిశెట్టి మోహన్ దాస్, ఆడిటర్ కే రాజేష్, ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్ధా హనుమంతరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మి నరసింగరావు,బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజనమ్మ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు,టిడిపి నాయకులు కొఠారి నాగేశ్వరరావు,అనంతమ్మ, కపిల్ బాషా, శ్రీ హర్షిని విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన పలువురు లంకా. దినకర్ ను ఘనంగా సత్కరించారు.

# వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

### టి5 కాలువను పుల్లలచెరువు చిన్న కండ్లేరు వరకు పొడిగించాలి

### పుల్లలచెరువు తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు



**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 28**

వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరగా పూర్తిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు సోమవారం పుల్లలచెరువు మండల తహసిల్దార్ మహమ్మద్ నయూమ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల నాయకులు గురునాథం మాట్లాడుతూ 1996లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టును శంకుస్థాపన జరిపి 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు వెలుగొండను పూర్తి చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శన మనీ గురునాథం విమర్శించారు. కూటమీ ప్రభుత్వం ఏర్పడ్డప్పట్నించి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఈ ఇద్దరు మంత్రులు సైతం ఇదే విషయాన్ని పునరుద్ఘాటించడంతో ఈ ప్రాంతవాసుల్లో ఆశలు మళ్లీ చిగురించాయి.యర్రగొండపాలెం నియోజకవర్గంలో 66,300 ఎకరాలను సాగులోకి తెచ్చే ప్రాజెక్టు ప్యాకేజీ-2లోని తీగలేరు ప్రధాన కాలువ ఎర్రగొండపాలెం మండలం వీరాయపాలెం సమీపాన 48.15 కి.మీ వద్ద ముగుస్తుంది. ప్రాజెక్టు మొదటి అలైన్మెంట్ ప్రకారం ఇక్కడే మొదలయ్యే టి5 కాలువను 27.95 కి.మీ. దూరంలోని పుల్లలచెరువు సమీపాన ఉన్న చిన్నకండ్లేరులో కలపాల్సివుంది. ఇలా చేస్తే అదనంగా 11,500 ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. మల్లపాలెం దగ్గరలో అటవీ ప్రాంతం నుంచి కాలువ తవ్వాల్సి రావడంతో అలైన్మెంట్ మార్చేశారు. సాంకేతిక కారణాలను చూపి నిర్మాణమే నిలిపివేశారు. దాంతో తమకు అన్యాయం చేశారంటూ రైతులు ఏళ్లతరబడి ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. పాత అలైన్మెంట్ ప్రకారమే నిర్మించాలని బలంగా కోరుకుంటున్నారు. కాలువ పూర్తయితే యంద్రపల్లి, మల్లపాలెం, వెంకటరెడ్డిపల్లె, ఉమ్మడివరం, పుల్లలచెరువులకు తాగు, సాగు నీటి ఇబ్బందులు శాశ్వతంగా తీరిపోతాయనడంలో సందేహం లేదనీ ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే వెలుగొండ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గురునాథం డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం

### సలగల రాజశేఖర్ బాబు



**పెన్ పవర స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 28**

కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతుందని బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు చెప్పారు. సోమవారం బాపట్ల పట్టణంలోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. అప్పుల ఊబిలోనూ సకాలంలో పెన్షన్లు జీతాలు అందిస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతుందన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిలో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేస్తే ప్రస్తుతం అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని తెలిపారు. నాలుగు నెలల లోనే 175 నియోజకవర్గాల్లో అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేశారని ఉచిత ఇసుక పాలసీమ అమలు చేస్తూ కూలీలందరికీ పని కల్పించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. అదేవిధంగా రాజధాని అమరావతిని వేగంగా అభివృద్ధి చేస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను పునరావడం కాకుండా చర్యలు చేపట్టారన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో దీపం పథకం అమలు చేసి సూపర్ సిక్స్ పథకాల అమలకు చర్యలు చేపట్టారన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత**

కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గతంలో సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందించే వారిని ప్రస్తుత రోజులకు అనుగుణంగా ప్రమాద బీమాను 5 లక్షల రూపాయలకు పెంచి కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత కల్పిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలుగా ప్రకటించడం జరిగిందన్నారు సభ్యత్వ నమోదును ఆన్లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త తప్పనిసరిగా సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

**సర్పంచ్ షేక్ మహబూబ్**

**పీరా. పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి**

**సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**





**పెన్ పవర్, కంభం అక్టోబర్ 28**

సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు కంభం మండలం హజరత్ గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి తెలిపారు. వీధులను పరిశీలించి ప్రతి వీదిలో బ్లీచింగ్ శానిటేషన్ చేయడం జరిగింది. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని వారు తెలిపారు. అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు దోమలతో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు .వీధుల వారు మురికి నీరు నిల్వ ఉంచకుండా చూడాలని కోరారు . ప్రతి వీధిలో శానిటేషన్ తో పరిశుద్ధ పై దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలిలో ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

పొదిలిలో ఎల్ఐసి ఏజెంట్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు సోమవారం నాడు పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏజెంట్లు తమ సమస్యల్ని యాజమాన్యం పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎల్ఐసి యాజమాన్యం తమ కమిషన్ తగ్గించి, అన్యాయం చేసిందని విమర్శించారు ఎల్ఐసి వ్యాపారం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ కుటుంబాలు యాజమాన్యం తీసుకున్న మొండివైఖరి వల్ల రోడ్డున పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఎల్ఐసి యాజమాన్యం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని ఎల్ఐసి ఏజెంట్లు కోరారు.



# పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -రక్తదాన శిబిరమును ప్రారంభించిన ఇంటూరి












**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 28**

పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది అని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపం నందు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కందుకూరు సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న రక్తదాన శిబిరాన్ని ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ రక్షణకు సమాజంలో శాంతిభద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ప్రతి పోలీసును స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. 24 గంటలు విధులు నిర్వహిస్తూ వారి జీవితాలను ప్రజలకు అంకితం చేస్తున్నారని పోలీసులను కొనియాడారు. విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 పోలీసుల అమరవీరుల దినోత్సవం గా జరుపుకుంటాం అని అన్నారు. విధి నిర్వహణలో తమ కుటుంబాల సైతం దూరంగా ఉంటూ ప్రజల కోసం పోలీసులు పని చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసుల్ని గౌరవించడం మన కర్తవ్యంగా ప్రతి పౌరుడు భావించాలని ఎమ్మెల్యే కోరారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పది అన్నారు. రక్త దానం చేయటం వల్ల ఆపదలో ఉన్న మరో ప్రాణాన్ని రక్షించే అవకాశం మనకు లభిస్తుందని తెలిపారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. రక్త దానం చేసేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. చెన్నా రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 117 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి బాలసుబ్రమణ్యం, సిఐ వెంకటేశ్వరరావు, పట్టణ, రూరల్, గుడ్లూరు, ఉలవపాడు మండలాల ఎస్సైలు సాంబయ్య, మహేంద్ర నాయక్, రమణయ్య, వెంకట్రావు, అంకమ్మ, టిడిపి నాయకులు దామా మల్లేశ్వరరావు, పొడపాటి మహేష్, షేక్ రఫీ, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, మోషే, షేక్ సలాం, విద్యార్థులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి సుధాకర్ తల్లికి నివాళి అర్పించిన పలువురు నేతలు, ఉద్యోగులు



**లింగసముద్రం పెన్ పవర్, అక్టోబరు 28**

లింగసముద్రం మండలం ఆంధ్రజ్యోతి విలేకరి జడ సుధాకర్ రావు తల్లి కాంతమ్మ మృతదేహానికి పలువురు నేతలు, ఉద్యోగులు సంతాపం తెలిపారు. ఒంగోలులోని రిమ్స్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం కాంతమ్మ మృతి చెందారు. దీంతో సుధాకర్ ఆయన బంధువులు ఆమె మృతదేహాన్నిఇంటికి తీసుకొని వచ్చారు. దీంతో మండల టీడీపీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉపాధ్యలు ఎన్ నారాయణ, మాజీ ఎంపీపీ పూరిమిట్ల బాలకోటయ్య, సర్పంచులు పులి రాఘవులు, డి మల్లిఖార్జున, మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, లింగసముద్రం గ్రామ టీడీపీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లూరి ముసలయ్య, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, సీహెచ్ బాలకోటయ్య, జంపాల శివప్రసాద్, లోమడ ప్రసాద్, ఎం మోహన్రావు, షేక్ హజరత్, వైసీపీ నాయకులు, సీహెచ్ రాఘవులు, పి రామ్మూర్తిరెడ్డి, బి ఓంకారం, ఎంపీటీసీ సభ్యులు దగ్గు వెంకటేశ్వర్లు, ఆర్ఎంపీ వైద్యులు షేక్ షఫీ, పీహెచ్సీ వైద్యాధికారి డా.పి రమేష్ శ్రీనివాసులు, ఆరోగ్య సిబ్బంది, వెలుగు ఏపీఎం సింహాద్రిరావు, విలేకరు క్రిస్టఫర్ సీహెచ్ కొండలరావు, మదెలరమేష్, డిఏ కొండలరావు, మహిళా పోలీస్ ఎం ప్రియాంక తదితరులు కాంతమ్మ మృతదేహాన్ని సందర్శించి, నివాళి అర్పించారు. అనంతరం సుధాకర్ ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. తదుపరి కాంతమ్మ మృతదేహాన్ని స్మశానవాటికలో ఖననం చేశారు.

# ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కబడ్డీ పోటీలలో విజయంతో తిరిగి రావాలి

### ఏ.కే.యూ టీమును ఆశీర్వదించిన విసి ప్రొఫెసర్ మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు




**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 28:**

ఈ నెల 30 వ తేదీ నుంచి నవంబర్ 4వ తేదీ వరకు చెన్నై లోని ఎస్.ఆర్.ఎం యూనివర్శిటీలో జరగబోయే అంతర్ యూనివర్సిటీ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొనే ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన 12మంది క్రీడాకారులు విసి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు తదితరులను సోమవారం సాయింత్రం కలిసి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా వి.సి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ క్రీడాకారులు తన ఆటల్లో ఎటువంటి టెన్షన్ కు గురికాకుండా ఆటను ప్రదర్శించాలని తద్వారా విజయలక్ష్మిని చేరుకో వచ్చునని తెలిపారు. గెలుపు, ఓటములు సహజమైనప్పటికి సమిష్టి కృషితో రాణించి ప్రతి ఒక్క క్రీడాకారుడు బాధ్యతాయుతంగా తమ ఆట లోని నైపుణ్యాన్ని ప్రదర్శించడం ద్వారా లక్ష్యాన్ని సులువుగా చేరుకో వచ్చునని ఏ.కే.యూ. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు కబడ్డీ క్రీడాకారులకు సూచించారు. చెన్నై లోని ఎస్.ఆర్.ఎం. యూనివర్సిటీ లో పాల్గొనే ఆంధ్ర కేసరి యూనివర్శిటీ జట్టులో డి.గోపి రాజు, బి.సాయి రామ్, బి.చందు (ఏ.కే.వి.కే.డిగ్రీ కళాశాల, ఒంగోలు), డి.మధన్, బి.భాను ప్రసాద్ ( ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల, ఒంగోలు), జి. రహీం (జి.ఆర్.ఆర్ అండ్ టి.పి.ఆర్.డిగ్రీ కళాశాల, కంభం), వై.వి.నితిన్ ( శ్రీ వివేకా డిగ్రీ కళాశాల, కందుకూరు), ఎస్.మణి రెడ్డి (పి.ఎన్.సి.ఏ.డిగ్రీ కళాశాల, సింగరాయ కొండ), సి.హెచ్.శివ, ఎం.పవన్ నాగేంద్ర (జి.ఆర్.ఆర్ అండ్ టి.పి.ఆర్ డిగ్రీ కళాశాల, కంభం), డి.సాయి కిరణ్ (ఏ.కే.వి.కే.డిగ్రీ కళాశాల, ఒంగోలు), ఏ. నోవీన్ కుమార్ రెడ్డి (దగ్గుబాటి చెంచు రామానాయుడు మెమోరియల్ డిగ్రీ కళాశాల, ఇంకొల్లు) తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్, సెలక్షన్ కమిటీ సభ్యులు, ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంటా.సాయి సురేష్ తదితరులు ఉన్నారు. ఆంధ్రకేసరి యూనివర్శిటీ తరుపున అక్టోబర్ 30వ తేది నుంచి నవంబర్ 4వ తేదీ వరకు చెన్నై లోని ఎస్.ఆర్.ఎం.యూనివర్శిటీ నందు జరిగే ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ప్రొఫెసర్ జి. సోమ శేఖర తదితరులు ఏ.కే.యూ.కబడ్డీ జట్టుకు ఆల్ ద బెస్ట్ తెలిపిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య నాయకులు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 28**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ను ఆయన కార్యాలయంలో రాష్ట్ర వాసవి సేవాదళ్ అధ్యక్షులు పెనుగొండ శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెనుగొండ శీను మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా విజయం సాధించి, చరిత్రను తిరగ రాసిన ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు ఆర్యవైశ్యులకు అన్ని విషయాల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యేను కోరారు. ఆర్య వైశ్యులు తన గెలుపునకు ఎంతో కృషి చేశారని అటువంటి ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి పెనుగొండ శీను ఆర్యవైశ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు,జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు మురారి శెట్టి సుధీర్ కుమార్, జరుగుమల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా కిషోర్,కంకణాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలి -సిఐటియు




**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 28**

గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు . ఈ ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ గిద్దలూరు నగర పంచాయతీలోని మున్సిపల్ కార్మికులకు పనిముట్లు, సబ్బులు ,బట్టలు ,నూనెలు, చెప్పులు ఇవ్వాలని కోవిడ్ కార్మికులకు 21000 జీతం అమలు చేయాలని, డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం స్కిల్ సెమిస్కిల్డ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, అందరి కార్మికులకు రూ 21000 లు జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులను అదనంగా తీసుకోవాలని, కోవిడ్ కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలని అన్నారు. అనంతరం గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రంసమర్పించారు. ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం మురళి, పి పాపయ్య, కే బాలయ్య, పి రవికుమార్, ఐ చంటయ్య, చెన్నమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి - దామచర్ల సత్య









**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 28**

విద్యార్థులు భవిష్యత్తులో సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కోరారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం నిర్వహించిన మూడు జిల్లాల సైన్స్ ఫెర్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సంచలన మార్పులతో పాటు సాంకేతికతను, ఆధునికతను మెరుగుపరుస్తూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్కిల్ డెవలప్మెంట్ మీద ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకొని తమ ఫలితాలు సాధించాలని కోరారు. కళాశాలలో కావలసిన మౌలిక వసతులతో దామచర్ల కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులందరూ ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణం లో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సత్య ఆకాంక్షించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు దామచర్ల సత్యకు ఘన స్వాగతం పలికారు. కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సత్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మూడు జిల్లాల విద్యార్థులు సైన్స్ ఫెర్ లో ఏర్పాటుచేసిన నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, వసంత రాయుడు, నారాయణస్వామి, నరసారెడ్డి, కృష్ణారెడ్డి, గంగాధర్, సిఐ సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధికి ఊతమిస్తున్న రూడ్ సెట్




**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నందు ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువకులకు సద్వినియోగం చేసుకోవాలని రూడ్ సెట్ సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 6వ తేదీ నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు 30 రోజులు ఒంగోలులో శిక్షణ ఇస్తామన్నారు. 18 ఏళ్ల నుండి 45 ఏళ్ల లోపు యువకులు తమ వివరాలతో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి, సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించాలాన్నారు. 9573363141.

# యాక్టిజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా గోన





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 28**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థులకు డిఏఎస్ఎఫ్, సర్వశిక్ష అభియాన్ ల ఆధ్వర్యంలో సోమవారం యాక్టిజన్ క్లబ్ ఎన్నికలు నిర్వహించారు. ఈఎన్నికలో ఏడు మంది సభ్యులు పోటీ చేయగా యాక్టిజన్ క్లబ్ ప్రెసిడెంట్ గా టీ నిరీక్షణ, యాక్టిజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గా గోన రిత్వికలు విజయం సాధించారు. ఈసందర్భంగా ఎన్నికల నిర్వహణ అధికారి టి రమణారెడ్డి మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో యాక్టిజన్ క్లబ్ ఎన్నికల నిర్వహించడం జరిగిందని ఈఎన్నికలలో విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికలలో విజయం సాధించిన టి నిరీక్షణ, గోన రిత్వికల చేత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో ఎన్నికలపై అవగాహన, పోటీ తత్వాన్ని పెంపొందించేలా ఈఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈత సరదా తెచ్చిన తంటా !!

**వాగులో శవంగా తెలియాడిన యువకుడు**

**అనుమానాస్పద మృతియని కుటుంభం సభ్యులు ??**

**పోలీస్ స్టేషన్లకు తరలివచ్చిన గ్రామస్తులు**





**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 28**


గిద్దలూరు మండలం కేయస్ పల్లి గ్రామంలో సోమవారం విషాదం చోటుచేసుకుంది ‘ ఒకయువకుడు సమీపంలో ని వాగులో ఈత కొడుతూ మునిగి శవమై తెలాడు సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు బంధువులు కన్నీటిపర్యంతమయారు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి వివరాల్లోకి వెళితే కృష్టంసెట్టి పల్లె గ్రామానికి చెందిన ఐదు మంది యువకులు సరదాగా పార్టీ కనీ వెళ్లి కేయస్ పల్లి సమీపంలోని వాగువద్దకు వెళ్లారు ‘అనంతరం సరదాగా ఈతకు దిగారు. ఇందులో గడ్డం ఆనంద్ అనే యువకుడు నీటిలో మునిగి మృతిచెందారు . సమాచారం తెలుసుకొన్న తల్లిదండ్రులు సంఘటన స్థలానికి వెళ్లి మృత దేహాన్ని వెలికి తీయించి కన్నీరుమున్నీరుగా విలపించారు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అయితే తల్లిదండ్రులు తంకుమారునిది ఈత మృతికాదని అనుమానస్పద మృతి యని ఆరోపిస్తూ గిద్దలూరు పోలీస్ స్టేషన్ కు గ్రామప్రజల తో తరలివచ్చి ఆరోపించారు. పూర్తి వివరాలు తెలియాల్సింది ఉంది.

# పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 28**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను వినతి పత్రాల ద్వారా విన్నవించారు. పీజీఆర్ఎస్ లో 148 అర్జీలు నమోదయ్యాయి. పీజీఆర్ఎస్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఆన్ లైన్ లో వచ్చిన ప్రతి అర్జీని నిక్షిప్తం చేయాలన్నారు. మంత్రులు, శాసనసభ్యులకు వచ్చిన అర్జీలను సైతం ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. జిల్లాలోని ఎస్టీలందరికి ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 31వ తేదీన దీపావళి పండుగ నేపథ్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి అవసరతను బట్టి ముందస్తుగానే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకోవాలన్నారు. ఒకటో తేదీన ఉదయం ఐదున్నర గంటలకి లబ్ధిదారులకు సచివాలయాల సిబ్బంది పింఛన్ నగదు పంపిణీ చేయాలన్నారు. అక్రమాలు జరగకుండా మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు బాధ్యత వహించాలన్నారు. యువతలో నైపుణ్యాల గణన సర్వే ప్రక్రియ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభించాలన్నారు. ఇందుకోసం ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున సచివాలయాల సిబ్బందిని ఎంపిక చేసి పంపాలన్నారు. సర్వే చేసే సచివాలయాల సిబ్బందికి ఈనెల 30వ తేదీన శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏక్ తా దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమాలను ప్రతి మండలంలోనూ నిర్వహించాలన్నారు. ఉదయం 7:30 గంటలకు ర్యాలీలు, రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలో ఉదయం ఏడున్నర గంటలకు మున్సిపల్ పాఠశాల వద్ద నుంచి గడియార స్తంభం వరకు రన్ ఫర్ యూనిటీ, ర్యాలీ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అధికారులంతా హాజరు కావాలన్నారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో సూర్యలంక బీచ్ వద్ద సోమవారాలలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సముద్ర తీరం వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానపు గదులు, దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని అంశాన్ని బీచ్ ల వద్ద హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. కార్తిక మాసంలో పూజలు, తదుపరి స్నానాలు ఆచరించడానికి ప్రజలు అత్యధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ఆహార పదార్థాలకు ఎలాంటి నష్టం లేకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## పమిడి చిట్టెమ్మ సేవలు ఎనలేనివని

# బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ





**పెన్ పవర స్టాప్ రిపోర్టర్ బాపట్ల 28**

కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం లో తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ పమిడి చిట్టెమ్మ దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ పెద్ద గొల్లపాలెం గ్రామ సర్పంచ్ గా ఎంపీటీసీ సభ్యురాలిగా కర్లపాలెం మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఆమె చేసిన సేవలు మరువలేనివన్నారు ఎంపీపీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతి రావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ తాత లీలా వర ప్రసాద్,నక్కల వెంకటస్వామి, తోట నారాయణ, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి కలకోట కిషోర్ రెడ్డి పిట్టల వారి పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు మోదుగుల శంకర్ రెడ్డి, మద్దాల ముసలయ్య. కర్లపాలెం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు. మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజ్ బకాయిలు వెంటనే చెల్లించాలి




**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 28**

పెండింగ్ ఫీజ్ బకాయిలు విడుదల చేయాలని సోమవారంనాడు ఎస్ ఎఫ్ ఐ ఆద్వర్యం విద్యార్థులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈసంద6 ఎస్ ఎఫ్ ఐ కమిటీ అధ్యక్షుడు డి తేజా మాట్లాడుతూ పెండింగ్ ఫీజ్ బకాయిల వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యాదీవెన ,వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, సంకేమ వసతిగృహాల లో మెస్ చార్జీలను రూ 3000 లకు పెంచుతూ, పక్కప్రభుత్వా భవనాలను నిర్మించాలని జీవో 77ను ను రాదు చేసి పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపచేయాలి. తల్లికి వందనం పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి. డిగ్రీలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ మెంబెసర్స్ కొమ్మునూరి. నవీన్, అమర్నాద్,కార్తీక్,వినోద్,వంశీ తదితరులు విద్యర్థులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు నిధులు కేటాయించాలి



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 28**

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి చేసేందుకు, నిర్వాసితుల ఆర్ –ఆర్ ప్యాకేజీ పరిష్కారానికి ఈ బడ్జెట్లోనే 2 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని, ప్రాజెక్టు నిఖర జలాలు కేటాయించాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. జూనియర్ అసిస్టెంట్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ప్రకాశం జిల్లా, పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి, వరప్రదాయిని అయిన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు 1996లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టు 80% వరకు పూర్తి అయిందని ఇంకా 2వ టన్నెల్ 5 కిలోమీటర్ల మేర లైనింగ్ వర్క్, టన్నెల్ నుండి రిజర్వాయర్ వరకు త్రవ్విన కెనాల్ కు 5 కిలోమీటర్ల లైనింగ్ వర్క్, పూర్తికాని పనులను పూర్తి చేయడానికి సుమారు 800ల కోట్లు అవసరమవుతాయని, రిజర్వాయర్ 11 ముంపు గ్రామాల్లో ఆర్ %ఇ% ఆర్ ప్యాకేజీ లబ్దిదారులు 7500 మందికి పరిష్కారం చేయడానికి 1065 కోట్లు అవసరమవుతాయనిఅన్నారు. మొత్తం మీద 2000 కోట్ల వరకు అవసరమవుతాయని ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ వర్గాల ద్వారా తెలిసిందన్నారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్ట్ కెనాల్ పనులు పూర్తి చేయాలన్నారు. కెనాలు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేసారు. ప్రాజెక్టు నిఖర జలాలు కేటాయించాలని జి.ఓ. చేయాలన్నారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి నక్కు తిరుపతయ్య, మన్నే సాంబశివరావు, ఎన్. యోగయ్య, మొగిలి చిన్న వెంకటేశ్వర్లు, ఎన్ బ్రహ్మయ్య, డి దస్తగిరి, తదితరులు ఉన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం




**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 28:**

బెస్తవారిపేట ఐసిడిఎస్ కార్యాలయం నందు హెచ్‌సిజిఎంఎన్ ఆర్ క్యాన్సర్ ఆసుపత్రి అధర్యంలో సిడిపిఓ నీలోఫర్ అధక్షతన క్యాన్సర్ అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంకాలాజీ డాక్టర్ శ్రేష్ట మట్లాడుతూ క్యాన్సర్ అంటే కనాల అసమానమైన పెరుగుతో ఇతర అంగాలను దాడి చేయడాన్ని క్యాన్సర్ అంటారని ఈ క్యాన్సర్ లు పలు రకాలుగా ఉన్నాయని, వాటిల్లో బ్రెస్ట్ క్యాన్సర్ అంటే ఇద్దరు క్యాన్సర్ ఒకట అని, ఆడవారిలో 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వారికి బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది ఇంటిలో ఎవరికైనా తమ వారసులకు క్యాన్సర్ ఉన్నట్లైతే అటువంటి వారికి 5% బ్రెస్ట్ క్యాన్సర్ సంక్రమించే అవకాశం ఉన్నాయని, ఆహారపు అలవాట్లను బట్టి క్యాన్సర్ వస్తుంధని ధీని పై అవగాహనా చాల అవసరం అని అన్నారు. అదేవిధంగా గర్భశయ క్యాన్సర్ అంటే గర్భశయం లో ఏర్పడే క్యాన్సర్ కానిది అని ధీని లక్షణాలు పొత్తికడుపు వెడల్పుగా ఉండటం,రక్త శ్రావం క్రమం లేకపోవడం, ఆకలీ లేకపోవటం సాధరణంగా 60 నుండి 65 సంవత్సరాల మధ్య వయసు వారికి గర్భశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కనజాలాల పరీక్షల ద్వార లేధా బయాప్సీ ద్వార గుర్తించవచ్చు అన్నారు. వీటి పై మహిళలకు అవగాహన ఎంతైనా అవసరమని అన్నారు. ఈ అవగాహన ప్రోగ్రామ్‌లో హెచ్ సిజి ఎంఎన్ ఆర్ క్యాన్సర్ ఆసుపత్రి అసోసియేట్ మేనేజర్ సంద్రపాటి ప్రభాకర్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గాలెమ్మ,అంగన్‌వాడి కార్యకర్తలు హెచ్ సి జి ఎం ఎన్ ఆర్ ఆసుపత్రి సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.

# రక్తదాతలు ప్రాణదాతలే

## రక్తధాన కార్యక్రమాలు ఉధ్యమంలా కొనసాగాలి డియస్పి నాగరాజు





**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 28**

ప్రతి ఒక్కరికి అన్నివేళల,అత్యవసర సమయాలలో రక్తం అవసరం ఎంతో ఉంటుందని,రక్తధాతలు ప్రాణదాతలేనని మార్కాపురం డియస్పి నాగరాజు అన్నారు. సోమవారం పోలీసు అమరవీరుల వారోత్సావాల సందర్భంగా,జిల్లాఎస్పి ఏ ఆర్ దామోధర్ ఆదేశాల మేరకు స్ధానిక పోలీసు స్టేషన్లో రక్తధాన శిభిరాన్ని ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రక్తాన్ని కృతిమంగా తయారు చేయలేరని,మానవ శరీరంలో తయారయ్యే రక్తం కొన్ని అత్యవసర పరిస్దితులలో సంజీవనితో సమానమని అన్నారు. రక్తధానం చేయడం వల్ల కూడా ధాతలు ఆరోగ్యంగా ఉంటారని,రక్తధాన కార్యక్రమాలు ఉధ్యమంలా జరగాలని కోరారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటు రక్తధానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపి,వారికి ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈ రక్తధాన శిభిరంలో ముస్లీంయూత్ సొసైటి అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ,బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి,వెంకటేశ్వర్లు,తమ సేవలను అందించారు. సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది, మదర్ థెరిస్సా ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరనాయక్, యువకులు పాల్గోని రక్తధానం చేసారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రభాకరరావు,యస్సై పి,చౌడయ్య,వైధ్యశాల సిబ్బంది పాల్గోన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి

## పొదిలి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు

**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరగా పూర్తిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది ఈ మేరకు ఆ పార్టీ నాయకులు సోమవారం నాడు పొదిలి మండల తహసిల్దార్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడుతూ 1996లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టును శంకుస్థాపన జరిపి 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు వెలుగొండను పూర్తి చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శన మనీ వెంకటరత్నం విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే వెలుగొండ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వెంకటరత్నం డిమాండ్ చేశారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



### సమస్యలు విన్నవించుకున్న 44 మంది అర్జీదారులు

### చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తాం -జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 28**

చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారులు వారి కష్టాలను, బాధలను, వివిధ సమస్యలను స్వయంగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఎస్పీ వారి సమస్యలను విని, వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగ పరిష్కరించి, బాధితులకు న్యాయం చెయ్యాలని ఆదేశించారు అర్జీలను చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు ఈ రోజు నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో 44 మంది ఫిర్యాది దారులు అర్జీలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉన్నత పాఠశాల తరగతి గదులను పరిశీలన

### కనిగిరి ఉప విద్యాశాఖ అధికారి చంద్ర మౌళీశ్వర్





**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 28**

స్థానక ప్రభుత్వ హైస్కూల్ నందు సోమవారం కనిగిరి ఉప విద్యాశాఖాధికారి చంద్ర.మౌళీశ్వర్ తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు 8.9.10 తరగతి విద్యార్థుల తో మాట్లాడుతూ మీ ఉపాధ్యాయులు చదువు ఎలా చెబుతున్నారు అని విద్యార్థులను అడిగి తెలుసుకొని రేపు రాబోయే పదో తరగతి పరీక్షలను దృష్టిలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకి సూచనలు ఇవ్వడం జరిగినది. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు మంచి మార్కులు తీసుకువచ్చే విధంగా సాయంత్రం స్కూలు వదిలిన తర్వాత విద్యార్థులకు స్కూల్లో స్టడీఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు కమిటీ నెంబర్ బొప్పూరి రాజేష్ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా




**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ శ్రావణ్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులు చాలా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని గత సంవత్సరం సమ్మె కాలంలో అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని ఒప్పందాలను అంగీకరించిందని అప్పటి మినిట్స్ ఒప్పందాలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని అలాగే పట్టణాలలో పనిచేస్తున్న కార్మికులకు పనిముట్లు, రక్షణ పరికరాలు సక్రమంగా ఇవ్వడం లేదని అందువలన పనులలో ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా యూనిఫాం, కొబ్బరి నూనెలు, సబ్బులు ఇవ్వడం లేదని 60 సంవత్సరాలు నిండిన కార్మికులను తొలగిస్తున్నారని వారికి ప్రభుత్వం నుండి రిటైర్డ్ బెనిఫిట్స్ కానీ పెన్షన్ విధానం గాని ఇవ్వకుండా నిర్ధాక్షణంగా ఇళ్లకు పంపిస్తున్నారని వారి పిల్లలని ఆప్కాస్ లో చేర్చుకోవాల్సి ఉన్నప్పటికీ అది జరగడం లేదని అన్నారు. డైలీ కార్మికులు తక్కువ జీతాలతో సంవత్సరాల తరబడి పనులు చేస్తున్నప్పటికి కార్మికులను ఆప్కాస్ లో చేర్చలేదని డైలి కార్మికులకు ప్రతినెల జీతం చెల్లించడం లేదని ప్రమాదవ శాత్తూ మరణించినా కార్మికులకు ప్రభుత్వం నుండి సహాయం అందడం లేదని తెలిపారు. పట్టణా విస్తరణ మేరకు కార్మికులను పెంచాల్సి ఉందని ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై. కృష్ణమోహన్, జి. మధుసూదన్ రావు తోపాటు యూనియన్ నాయకులు తురక శీనయ్య, కె. బాబు, బిడదల మహేష్, ఎం పోలయ్య, ఒంగోలు రమేష్, పి జేమ్స్ మహిళా నాయకులు పరుసు చిన్నమ్మ, పల్లె పాటీ అనిత, లక్ష్మి కాంతమ్మ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# పొదిలిలో మునిసిపల్ కార్మికుల ధర్నా




**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

తమ న్యాయమైన సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాడు పొదిలిలో మునిసిపల్ కార్మికులు ధర్నా జరిపారు పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద కార్మికులు తమ సమస్యల్ని పరిష్కరించాలని నినాదాలు చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ పొదిలి నగర పంచాయతీలోని మునిసిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు మునిసిపల్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు నగర పంచాయతీ కార్మికులకు 36 నెలల హెల్త్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం విచారకరమన్నారు అలాగే 16 రోజుల సమ్మె ఒప్పందాలు పది మాసాలు దాటినప్పటికీ ఇంతవరకు అమలు చేయకపోవడం సమంజసం కాదన్నారు అత్యంత దుర్గంధంతో కూడిన పారిశుద్ధ పనులు చేస్తూ, ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్న కార్మికుల పట్ల అధికారులు ఉదాసీనత వైఖరి అవలంబించడం మంచి పద్ధతి కాదన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మునిసిపల్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని, అలాగే పారిశుద్ధ్య కార్మికులకు నోటి మాస్కులు, హ్యాండ్ గ్లౌజులు సరఫరా చేయాలని రమేష్ కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి సుబ్బయ్య, వి కోటేశ్వరరావు నాయకులు కె.వి నరసింహం, జి నాగేశ్వరరావు, రామయ్య, పి నాగేంద్రం, కోటేశ్వరమ్మ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

శారీరక దారుడ్యానికి, మానసిక వికాసానికి క్రీడలు అవసరమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పుల్లారెడ్డి నగర్ లో ప్రైమో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 20 టీములు పాల్గొనగా, ఏ టీం తో ఏ టీం పోటీ పడాలో ఆయన డ్రా తీశారు. అనంతరం బ్యాట్ పట్టి క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, ఓడిన వారు చింతించవలసిన అవసరం లేదన్నారు. తరువాత సాధించబోయే విజయానికి ఈ ఓటమి నాంది అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరివీధి ప్రసాద్, దేవరకొండ శ్రీను, భోగ్యం కిషోర్ కుమార్ రెడ్డి, కేతిరెడ్డి విష్ణుతేజారెడ్డి, కావలి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# సీడ్స్ దుకాణాలపై మెరుపు దాడి చేసిన వ్యవసాయ అధికారి ఏ.లలిత





**కావలి పెన్ పవర్ అక్టోబర్ 28**

కావలి మండలంలోని ప్రముఖ సీడ్స్ కేంద్రమైన ఇందిరా సీడ్స్ ను సోమవారం కావలి మండల వ్యవసాయ అధికారి ఏ.లలిత సందర్శించారు. అనంతరం ఆమె సీడ్స్ నాణ్యతను, రిజిస్టర్స్,బిల్ బుక్స్ ,విత్తన కొనుగోలుకు సంబంధించి ఇన్వైసులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరా సీడ్స్ లో పలు రకాల వరి విత్తన రకాలు ఉండటం గమనించి సందేహం ఉన్న వరి రకాల నుండి 5 విత్తనల నమూనాలు సేకరించడం జరిగిందన్నారు. ఈ విత్తన వరి రకాలును సంబంధిత రీజనల్ కోడింగ్ సెంటర్ కు నాణ్యత ప్రమాణాల పరీక్ష నిమిత్తం పంపడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ మొదలు కావడం వలన రైతులు వరి సాగు కొరకు విత్తనాల కొనుగోలు చేస్తున్నందున అటువంటి పరిస్థితుల్లో ప్రతి విత్తన దుకాణాన్ని విధిగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. విత్తనదారులు ఎటువంటి ఉల్లం ఘనకు పాల్పడిన నకిలీ విత్తనాలు అమ్ముతున్న సరైన బిల్లులు లేకుండా వ్యాపారం చేస్తున్న కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# భారతదేశ ఉజ్వల భవిష్యత్తు భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం: బిజెపి నేతలు



### బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన

**చీరాల, అక్టోబర్ 28, పెన్ పవర్**

భారతదేశ ఉజ్వల భవిష్యత్తు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, బిజెపి సీనియర్ నేతలు అన్నారు. చీరాల ఆర్. ఆర్.రోడ్ లో, జరిగిన భారతీ య జనతా పార్టీ సభ్యత్వ న మోదు కార్యక్రమానికి, ప్రజల నుండి విశేష స్పందన లభిం చింది. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ, దేశ అభివృద్ధిని, దేశ సంక్షేమాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ, బిజెపి సభ్యత్వాన్ని తీసుకొని,మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియ ర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, ముప్వల వెంకట రమణారావు, కాకర్ల శ్రీ వెంకటేశ్వరావు, వేముల వెంక టేష్, తడవర్తి చంద్రశేఖర్, తడ వర్తి రఘు,అవ్వారు హనుప్రసా దు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్ట్‌కు రెండు వేల కోట్లు కేటాయించాలి

### ఎమ్మార్వో వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 28**

వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ 2 వేల కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరుతూ మండల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ ఎ జితేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ట్ కు నిధుల కేటాయింపుతోపాటు ప్రాజెక్ట్ పరిధిలోని 7500 మంది నిర్వాసితులకు తక్షణం ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్ట్ కెనాల్ పనులు పూర్తి చేయాలని, కెనాల్స్ కు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని, ప్రాజెక్ట్ కు నికర జలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు వెలుగొండ ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి వి. జోసెఫ్, ఏపీ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ఢాకాల పుల్లయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆర్ యోగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వేల్పుల అంకయ్య, సీపీఐ కంభం మండల కార్యదర్శి ఏలేం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలను పరిష్కారం చేయాలి

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 28**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని విద్యుత్ శాఖ అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ట్రాన్స్ఫార్మర్ల కొరత, పంట పొలాలకు విద్యుత్ సప్లై, ట్రాన్స్ఫార్మర్స్ అవసరత , గ్రామీణ ప్రాంతాల్లో లోవోల్టేజ్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు నియోజకవర్గంలో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని, సోలార్ విద్యుత్ సప్లై, వినియోగం తదితర అంశాల పై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ డీఈ , ఏఈలు పాల్గోన్నారు.

# బాషావలికు ఉత్తమప్రతిభ రివార్డు

### కానిస్టేబుల్ బాషాను అభినందించిన సిఐ,యస్సై సిబ్బంది




**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ అక్టోబర్ 28**

పోలీసు శాఖలో విధినిర్వాహణలో ఉత్తమ ప్రతిభను చూపి,మూడు కీలక కేసులను త్వరితగతిన చేదించినందుకు కానిస్టేబుల్ పి,బాషావలి ఉత్తమ ప్రతిభ రివార్డు అందుకున్నారు. యర్రగొండపాలెం పోలీసుస్టేషన్లో లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న పి,బాషా వలి పట్టణంలోని రాళ్ళవాగు సమీపంలో వృద్ధురాలి హత్యకేసులో నిందితుడైన చత్తిస్ గడ్ రాష్ట్రానికి చెందిన సుషెన్‌ను 12 గంటల్లో సిసి ఫుటేజీ ద్వారా గుర్తించారు.అలాగే మరో హత్య కేసులో నిందితుడు చెంచుపాములకాలనీకి చెందిన ఓరుగంటి రాజేష్ ను 6 గంటల సీసీ ఫుటేజీ ద్వారా నిందితుడిని గుర్తిం చారు. ద్విచక్ర వాహన చోరికేసులో నిందితుడైన ఆవుల బ్రహ్మయ్య ను ఇందిరమ్మ కాలనీ సమీపంలో గంటవ్యవధిలో పట్టుకుని మూడు కేసులను పీ బాషా వలి గుర్తించారు. ఆయన ప్రస్తుతం కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తు పీఎస్ ఎస్‌హెచ్‌ఓ లకు కూడా ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకరరావు మాట్లాడుతు, పోలీసు శాఖలో ఉన్నతాదికారుల ఆదేశాలు పాటిస్తు నిజాయితి సేవలు అందించి కీలక కేసులలో ప్రతిభ చూపిన పి,బాషావలి రాష్ట్రడిజిపి ఇచ్చే ఎబిసిడి అవార్డుకు కూడా అర్హుడని అభినందనలు తెలిపారు.

# నిష్పక్షపాతంగా విధులు నిర్వహించడమే లక్ష్యం

### ఆర్. డి. ఓ. చంద్రశేఖర్ నాయుడు

### చీరాల నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన చంద్ర శేఖర్ నాయుడు

**చీరాల, అక్టోబర్ 28, పెన్ పవర్**

ప్రజా సమస్యల పరి ష్కారమే ధ్యేయంగా, నిష్పక్ష పాతంగా విధులు నిర్వహించ డమే లక్ష్యంగా, కృషి చేస్తానని, చీరాల నూతన ఆర్డీవో గా బా ధ్యతలు స్వీకరించిన టి.చంద్ర శేఖర్ నాయుడు స్పష్టం చేశా రు. మర్యాదపూర్వకంగా బాప ట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట ము రళిని,చీరాల నూతన రెవెన్యూ డివిజినల్ అధికారి టి.చంద్రశే ఖర్ నాయుడు కలసి, పూల మొక్కను అందజేశారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ఆర్డీవోకి వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆర్డిఓ వంశీకృష్ణ కి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం హర్ష, కావలి పట్టణ కార్యదర్శి ఉదయ్ కుమార్ , మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు. పెండింగ్లో ఉన్న కోట్ల రూపాయల విద్య దీవెన – వసతి దీవెన, వెంటనే విడుదల చేయాలని, అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, తల్లికి వందనం పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ అమలపై స్పష్టత ఇవ్వాలని, జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ చదివే విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయాలని, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్ కు సొంత భవనాలు కేటాయించాలని, డిగ్రీలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని ,ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు ఎం జీవన్, కావలి కమిటీ సహాయ కార్యదర్శి – వీ.మోక్షిత్ సాయి సభ్యులు లోకేష్, భాను ,సన్నీ ,అరుణ్, షైక్. నాయబ్ రసూల్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ కళాశాలలో

## పిసిబి డిజైన్ పై వర్క్ షాప్ నిర్వహణ



**చీరాల, అక్టోబర్ 28,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో, ప్రింటెడ్ సర్క్యూ ట్ బోర్డ్ డిజైన్ పై, వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు, కళాశాల సెక్ర టరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల ల క్ష్మణరావు లు తెలిపారు. ఎల క్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం లో, అక్టోబర్16 నుండి 29 వర కు, ద్వితీయ సంవత్సర విద్యా ర్థులకు, నిర్వహిస్తున్న వర్క్ షా ప్ ను సోమవారం పరిశీలించ డం జరిగిందని, కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ప్రి న్సిపాల్ మాట్లాడుతూ,ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలో, నిర్వహిస్తు న్న పిసిబి డిజైన్ పై వర్క్ షాప్ లో, పాల్గొనడం వల్ల విద్యార్థు లకు ఎంతగానో ఉపయోగప డుతుందన్నారు. ఈ.సీ.ఈ. వి భాగాధిపతి డాక్టర్ డి. రాజేం ద్ర ప్రసాద్ మాట్లాడుతూ, స ర్క్యూట్ డిజైన్ పై ప్రాక్టికల్ గా, వర్క్ షాప్ చేయడం వల్ల, వి ద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పె రిగి, పూర్తి అవగాహన కలుగు తుందన్నారు. త్వరలో వర్క్ షాప్ ముగియనున్నందున, విద్యార్థులు వేగాన్ని పెంచి, పూర్తిస్థాయిలో ప్రాక్టికల్స్ పూర్తి చేయాలన్నారు. ఈ వర్క్ షాప్ కు రిసోర్స్ పర్సన్ గా,ఉమామ హేశ్వరరావు పాల్గొన్నారు. కా ర్యక్రమంలో ప్రొఫెసర్లు ఎన్.వి. రాఘవస్వామి, ఎస్. రవీంద్ర, బి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల గోడౌన్ను

## తనిఖీ చేసిన సీఐ జి రాజేశ్వరరావు

**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

కావలి రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం వద్ద ఉన్న టపాసుల గూడౌన్ ని సోమవారం రూరల్ సీఐ జి రాజేశ్వరరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గూడెంలో టపాసులు ఉన్నప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై షాపు యజమానికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కావలి రూరల్ మండల పరిధిలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా టపాసులు అమ్మడం గాని, దగ్గర ఉంచుకోవటం నిషేధమన్నారు. అట్లు ఎవరైనా లైసెన్స్ లేకుండా తీసుకొని వచ్చి టపాసులు అమ్మినచో వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే టపాసులు అమ్ముకొనుటకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రదేశంలోనే అమ్మాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఎవరైనా అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. అదేవిధంగా లైసెన్సులు లేకుండా నల్ల మందు అమ్మడం మరియు రవాణా చేయడం చట్టపకారం నేరమన్నారు.



# ముందర పొట్టెమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే







**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 28**

కావలి రూరల్ మండల పరిధిలోని అన్నగారి పాలెం పంచాయితీ నడింపల్లి గ్రామంలో మంగళ అడవిలో వెలసియున్న అమ్మలను కన్న అమ్మ ముందర పొట్టెమ్మ తల్లి, గంగమ్మ తల్లి, తిరునాళ్ళు గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. చివరి రోజు అయినా సోమవారం ముందర పొట్టెమ్మ తల్లి తిరణాల్లో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రాంతాన్ని నిరంతరం రక్షిస్తున్న అమ్మ ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి వైపు దూసుకుపోతుందని, తుమ్మలపెంట రోడ్డు కూడా త్వరలో పూర్తి కానుందని తెలిపారు. కమిటీ సభ్యుల విన్నపం మేరకు అన్నగారి పాలెం రోడ్డు నుండి గుడి వరకు సిమెంట్ రోడ్డును వేయిస్తానని, అది కూడా సంక్రాంతి లోపు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దయతో మన ప్రాంతంలో పరిశ్రమలు రానున్నాయని, 55,000 ఉద్యోగాలు మన యువతకు రానున్నాయని తెలిపారు. వరుణుడి దయతో చెరువులు కళకళలాడుతున్నాయని, చెరువులకు నీరు తగ్గిన అందించే బాధ్యత నేను తీసుకుంటానని, నిర్భయంగా నార్లు పోసుకోండని అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డీఎస్పీ శ్రీధర్,రూరల్ సీఐ జి రాజేశ్వరరావు, ఎస్సై తిరుమల రెడ్డి, తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి







**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 28**

పట్టణ పరిధిలోని వివిధ ప్రైవేట్ విత్తనాల డీలర్ల షాపులను మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు(ఎ డి ఎ)పి అనసూయ తనిఖీలు నిర్వహించారు. ఎడిఎ మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా విత్తన నిల్వ పట్టిక (స్టాక్ బోర్డు) లో పంట పేరు,రకం,స్టాక్ నిల్వ మోతాదు, ధర పొందుపరచాలని, ధృవీకరించిన విత్తన కంపెనీలు నుండి మాత్రమే కొనుగోలు చేసుకోవాలని సూచించారు. వచ్చిన స్టాకు ను ఎప్పటికప్పుడు స్టాకు రిజిష్టర్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.రైతులకు తప్పనిసరిగా మొలక శాతం చూపించి , అమ్మిన తర్వాత రైతుకు రశీదు ఇవ్వాలని తెలియజేసారు.ప్రస్తుతం రైతులకు అందుబాటులో వరిలో,, అమర, బీజా, ఆర్ ఎన్ ఆర్, ఆదిత్య రకాలు,మినుము లో పి యు 31రకం, నువ్వులు :వై ఎల్ ఎం 66, గౌరీ రకాలు అందుబాటులో ఉన్నాయి అని తెలియజేసారు,డీలర్లు అందరూ తప్పనిసరిగా విత్తన నియంత్రణ ఉత్తర్వు 1983 ప్రకారం క్రయ విక్రయాలు జరపాలని లేనిచో వారి మీద చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోబాడునని ఆదేశించారు.

## జనవాసాల మధ్య పెట్టిన

# వైన్ షాపులను తక్షణమే తొలగించాలి

ఆంధ్రప్రదేశ్ ప్రజా సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో వంశీకృష్ణ కి వినతి పత్రం అందజేసిన నాయకులు



**కావలి పెన్ పవర్ అక్టోబర్ 28**

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా జనావాసాలు, బస్టాండ్,విద్యాలయాలు, బట్టల దుకాణాల వద్ద పెట్టిన ప్రైవేట్ మద్యం దుకాణాలను తక్షణమే తొలగించాలి ఆంధ్రప్రదేశ్ ప్రజాసంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ వంశీకృష్ణ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం విధానం వల్ల కావలి పట్టణంలోని బస్టాండ్ కు ఎదురుగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఆగే ప్రదేశం, తుమ్మలపెంట రోడ్డుసెంటర్, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మద్యం షాపుల వల్ల వస్త్రాలను కొనేందుకు వచ్చే స్త్రీలు, బస్ ఎక్కి దిగే మహిళా ప్రయాణీకు , గ్రామాల నుండి విద్యాలయాల్లో చదువు కునేందుకు వచ్చే విద్యార్థులు, మహిళా లు మద్యం షాపుల వద్దే మద్యం తాగే ఏర్పాటు చేయడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆ మద్యం షాపులను అక్కడి నుండి తక్షణం ఎత్తివేసి వేరొక చోట పెట్టుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దిపావళి పండుగ సందర్భంగా దుకాణాలన్నీ స్టేడియం లోనే అమ్మేలా అధికారులు ఏర్పాటు చేసినట్లు, మద్యం నగర్ ఏర్పాటు చేసి అక్కడే మద్యం విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యమాల పుట్టినిల్లు నెల్లూరు జిల్లా మహిళలు నడిపిన సారా మద్య నిషేధోద్యమాల వాటి ఫలితంగా సాధించుకున్న సారా నిషేధాన్ని మహిళల గౌరవాన్ని భద్రతను దృష్టిలో ఉంచుకుని సంపూర్ణమద్యనిషేధాన్ని ఏ ప్రభుత్వమూ సాధించడం లేదని అన్నారు . నిరాశలో ఉన్న మహిళలకు ఉపశమనాన్నిస్తూ మద్యం నగర్ ఏర్పాటు చేసి జనావాసాల వద్ద వెలసిన మద్యం దుకాణాలను ఎత్తివేసి మహిళల మాన ప్రాణాలను కాపాడాలి కోరారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర,సి. శారద,టీ.లక్ష్మి,డి. మురళి, అరవిందబాబు,కె.సూర్య, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే

# టిడిపి ధ్యేయం

**దామచర్ల సత్య**





**టంగుటూరు పెన్ పవర్, అక్టోబర్ 28**

కార్యకర్తల సంక్షేమం ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోట్ చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామం సమీపంలోని ఐఓసీదురుగా దామచర్ల క్యాంపు కార్యాలయంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కార్యకర్తల సంక్షేమ నిధిని ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 100 రూపాయలతో తీసుకోవాలని ద్వారా సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, మాజీ ఏఎంసి చైర్మన్ గోగ్రపాటి రామయ్య చౌదరి తోపాటు ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన సీఐ

**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 28**

పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కావలి రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కావలి రూరల్ సీఐ జి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.



# డిఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన







**చీరాల, అక్టోబర్ 28, పెన్ పవర్**

చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో, వన్ టౌ న్, టూ టౌన్, రూరల్ సీఐ ల ఎస్సైలు పర్యవేక్షణలో, పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను, అత్యంత ఘనంగా స్ఫూ ర్తిదాయకంగా నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం, పోలీస్ అమరవీరులకు నివా ళులర్పించి, వారి త్యాగాలను, పోలీస్ విధులను,సమాజ సేవ లో ఎన్నోఇబ్బందులను, అవరో ధాలను ఎదుర్కొంటున్న, పోలీ సుల ఔన్నత్యాన్ని చాటి చెబు తూ, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడమే కా కుండా, భావి భారత పౌరులు అయిన విద్యార్థినీ, విద్యార్థు లకు, పోలీసుల విధులు, పోలీ స్ స్టేషన్ లో విధుల నిర్వహణ తీరు, వాడే ఆయుధాలు తది తర వాటిపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా వ్యాసర చన, వక్తృత్వ తదితర పలు పోటీలు నిర్వహించి, వారిలో స్ఫూర్తిని నింపి దేశభక్తిని పెం పొందించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవా లలో భాగంగా,చీరాల ఏరియా ప్రభు త్వ వైద్యశాలలో, డిఎస్పి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరా నికి విశేష స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరంలో పలువు రు ఎస్సైలు పోలీస్ అధికారులు, జర్నలి స్టులు, పోలీస్ సిబ్బంది సైతం స్వచ్ఛందంగా పాల్గొని, రక్తదా నం చేయడం ప్రశంసనీయం.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# జగన్ చీకటిపాలన రహస్యాలన్నీ త్వరలోనే ప్రజల ముందుకు

## కుక్కపల్లివారిపాలెం, మైదవోలులో అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28:**
రాష్ట్రంలో అయిదేళ్ల జగన్ అరాచక, చీకటి పాలన రహస్యాలన్నీ త్వరలోనే ప్రజల ముందుకు రాబోతున్నాయన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అక్రమార్జన కోసం, అడ్డగోలు నిర్ణయాల కోసం అర్థరాత్రులు తెచ్చి, ఇంతకాలం గోప్యంగా దాచిపెట్టిన ప్ర తి ఉత్తర్వు జనం ముందు పెట్టబోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన జీవోలన్నీ ఆన్‌లైన్‌లో పెట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో జగన్ రెడ్డి అరాచకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు పారదర్శక పాలనకు బీజం వేసినట్లు అవుతోందన్నారు. చిలకలూరిపేట మండలం కుక్కపల్లివారిపాలెం, యడ్లపాడు మండలం మైదవోలులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. కుక్కపల్లివారిపాలెంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్లు, మైదవోలులో రూ.12 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన 5 ఏళ్లు అధికారంలో ఉండి ఇచ్చిన జీవోలు ప్రజలకు చిక్కకుండా దాచిపెట్టుకున్న ముఖ్యమంత్రి బహుశా జగన్ ఒక్కడే అయి ఉండొచ్చని దుయ్యబట్టారు. తెలుగుదేశం గత ప్రభుత్వ హయాంలో కూడా క్రమం తప్పకుండా జీవోలన్నీ ఆన్‌లైన్‌లో ఉంచేవారమని, జగన్ రెడ్డి వచ్చిన తర్వాత 2021 నుంచి మాత్రం ఆ సంప్రదాయానికి మంగళం పాడారన్నారు. చివరకు రాష్ట్ర హైకోర్టు చీవాట్లు పెట్టినా, జీవోలన్నీ ఆన్‌లైన్‌లో పెట్టాలని ఆదేశించినా, రహస్య పాలననే కొనసాగించారని అన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. అయిదేళ్ల పాటు అంతా మంచే చేసి ఉంటే, ప్రజలకు మేలు చేసి ఉంటే జీవోలను కూడా ఎందుకు దాచిపెట్టుకోవాల్సి వచ్చిందో జగన్ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం కూడా ఆసన్నమైందన్నారు. 2021 నుంచి 2024 మధ్య దాదాపు మూడే ళ్లపాటు జీవోలన్నీ దాచేశారని, అంత గోప్యం ఎందుకు పాటించాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాల న్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీ లలో ఆర్ .వి .ఎస్. సి. వి. ఎస్. ఇంగ్లీష్ మీడియం విద్యార్థి ప్రతిభ.



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**
ఈనెల 19 ,20, 21 తేదీలలో అనంతపురంలోని శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 43వ సీనియర్ బాల బాలికల రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు.రాష్ట్రం నుండి బాలబాలికలు 15 జిల్లాలు పాల్గొనగా బాపట్ల జిల్లా విశాఖపట్నంపై మూడు సున్నా తేడాతో విజయం సాధించి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.జి నాగ రామ్ చైతన్య ఈ విజయం సాధించడానికి ఎంతో కృషి చేశాడు.ఆర్ వి ఎస్ సి వి ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఈరోజు జరిగిన అభినందన సభలో శ్రీ చిలకలూరిపేట విద్యా సంఘం ప్రెసిడెంట్ తేళ్ళ సుబ్బారావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అయినటువంటి మైలవరపు శివానంద కుమార్ మరియు ప్రిన్సిపాల్ షేక్. గౌసూల్ అజం విద్యార్థిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో తమ విద్యార్థి మూడో స్థానం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ అభినంద సభలో స్కూల్ పి. ఈ.టి రజిని ఉపాధ్యాయుల బృందం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలి సి.ఐ హజరత్తయ్య...



**సింగరాయకొండ, పెన్ పవర్ అక్టోబర్ 28....**
సైబర్ మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సింగరాయకొండ సి.ఐ హజరత్తయ్య చెప్పారు. సోమవారం సింగరాయకొండ కెనరా బ్యాంక్ లో కస్టమర్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ.. ప్రస్తుత టెక్నాలజీని వినియోగించుకొని సైబర్ నేరగాళ్లు డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నట్లు అనౌన్ నెంబర్స్ ద్వారా మీకు కాల్స్ వస్తే వాటికి జవాబు ఇవ్వనవసరం లేదన్నారు. వెంటనే సంబంధిత బ్యాంకుకు గాని, సమీపంలోని పోలీసు వారికి గాని తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ రామాంజనేయులు, అసిస్టెంట్ మేనేజర్ విజయభాస్కర్, ఆర్వో రవి కిరణ్ పాల్గొని కస్టమర్లకు బ్యాంకు లు కల్పించే పలు సేవలు పై అవగాహన కల్పించారు.

# ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ప్రత్తిపాటి ఆదేశం..

## ఓటర్ నమోదు పై క్యాంపు కార్యాలయంలో సమీక్ష





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**
పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని మాజీమంత్రి ప్రత్తిపాటి పు ల్లారావు అన్నారు. పట్టణంలో ఉన్న విద్యాధికుల ఓటర్లను పెద్ద ఎత్తున నమోదు అయ్యే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సోమవారం నాడు ఆయన నివాసంలో ముఖ్య నాయకులకు ఇచ్చిన ఆదేశాల మేరకు స్థానిక ప్రత్తిపాటి పుల్లారావు క్యాంప్ కార్యాలయంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ లు పట్ట బద్రుల ఓటర్ నమోదు పై సమీక్షించారు సమయం తక్కువ ఉన్నందున ఓటర్ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని మన ప్రియతమ నాయకుడు పుల్లారావు ఆదేశాలతో క్యాంపు కార్యాలయంలో పట్టణ పార్టీ నాయకులతో కలిసి ఓటరు నమోదు వేగవంతం పై వార్డుల వారీగా పార్టీ శ్రేణులతో మాటలాడి ఓటర్ నమోదు ప్రక్రియ పై దృష్టి సారించాలని సమయం తక్కువ ఉన్నందున బూత్ కన్వీనర్లు ఎక్కువ సమయం కేటాయించి ఓటర్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ పట్టణ పార్టీ సెక్రెటరీ మద్దు మాల రవి, టీడీపి అధికార ప్రతినిధి మూరుకొండా మల్లి బాబు,టీడీపి నాయ కులు షేక్ అజారుద్దీన్, ముల్లా కరిముల్లా, చెరుకూరి కాంతయ్య, మక్కేనా నరసింహారావు, కరిముల్లా,షేక్ దరియా వలి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ మనవరాలు చిన్నారి హేమలత జన్మదిన వేడుకలు



**పలమనేరు అక్టోబరు 28,(పెన్ పవర్):**
పలమనేరు నియోజకవర్గంలో డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ అంటే తెలియని వారుండరు.ఎన్నో సేవాకార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు చేయడంలో ఆయనకి సాటి లేరు అనే విధంగా ముందుకు వెళ్తున్నారు.ఇదే క్రమంలో భాగంగా సోమవారం ఆయన ముద్దుల మనవరాలు చిన్నారి ఆకుల హేమలత మూడవ జన్మదిన వేడుకలు తన సొంత గ్రామమైన ముసలమడుగులో కుటుంబ సమేతంగా, శ్రేయోభిలాషుల కలయికతో,తన అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఆకుల గజేంద్రప్రసాద్ భార్య కీర్తిశేషులు ఆకుల హేమలతమ్మ మరణించిన తర్వాత ఆమెకు గుర్తుగా నిర్మించిన లతమ్మ గార్డెన్ నందు ఈపుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. సాక్షాత్తు ఆకుల హేమలతమ్మ తమ మధ్య ఉంది అనే భావన తెప్పించి జన్మించిన తన మనవరాలు పుట్టినరోజు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి తనపై ఉన్న ప్రేమను మరో మారు ఆకుల గజేంద్ర ప్రసాద్ కుటుంబం నిరూపించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి గజేంద్రప్రసాద్ శ్రేయోభిలాషులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గిద్దలూరు ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహా నిరసన




**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 28**
గిద్దలూరులో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గిద్దలూరు ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పాలసీల మీద జిఎస్టిని రద్దు చేయాలని ఎల్ఐసి ఏజెంట్లు డిమాండ్ చేశారు. పాలసీల మీద బోనసులు పెంచాలని ఏజెంట్లకు కమిషన్లు యధావిధిగా ఉంచాలని కోరారు. లక్ష సమ్మర్ సూడు ని ఇతర విధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, సెక్రటరీ రామకృష్ణయ్య, ట్రెజర్ ఆళ్ళబాబు మరియు ఏజెంట్లు పాల్గొన్నారు.


# షర్మిలమ్మను విమర్శించే అరత విజయసాయిరెడ్డికి ఎక్కడ ఉంది?

## చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**
రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి చంద్రబాబు నాయుడుకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించే అర్హత చంద్రబాబు నాయుడు సమీప బంధువైన విజయసాయి రెడ్డికి ఎక్కడిదని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి షర్మిలమ్మను విమర్శించడం ఆకాశం మీద ఉమ్మి వేయడమేనని గమనించాలని అన్నారు. చంద్రబాబు నాయుడు మేనల్లుడు నందమూరి తారకరత్న అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలోను, మరణానంతరం రోజులపాటు తారకరత్న కుటుంబ సభ్యులైన చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులతో మమేకమైన, సన్నిహితంగా మెలిగిన విజయ సాయి రెడ్డా షర్మిలమ్మను విమర్శించేది అని రాధాకృష్ణ ప్రశ్నించారు. అన్నాచెల్లెళ్ల మధ్య సమస్యలు వస్తే కుటుంబ సభ్యులు, పెద్దలు కూర్చుని సామరస్యంగా పరిష్కరించుకుంటారు కానీ వైకాపా నాయకులు సాయిరెడ్డి, పెద్దిరెడ్డి పేర్ని నాని లకు ఏం సంబంధం అని రాధాకృష్ణ ప్రశ్నించారు. ధర్మబద్ధమైన వాటా కోసం షర్మిలమ్మ పోరాడుతుంటే సాయి రెడ్డి,సుబ్బారెడ్డి ల రూపంలో అధర్మం అన్యాయం అన్యాయం అని ఆకలి కేకలు వేస్తుందని ఎద్దేవా చేశారు. రాయలసీమ సంస్కృతిలో చెల్లెళ్ళ కోసం ప్రాణాలు ఇచ్చే అన్నలు ఉన్నారు కానీ జగన్ రెడ్డి లాగా చెల్లిని, జన్మనిచ్చిన తల్లిని కోర్టు మెట్లు ఎక్కించే వారు ఉండరని రాయలసీమ ఆడపడుచులు భాధపడుతున్నారని అన్నారు చిన్నాన్న కూతురైన ఒక చెల్లి తన తండ్రిని హత్య చేసిన వారి మీద పోరాడుతుంటే సహకరించని, , స్వయంగా రక్తం పంచుకు పుట్టిన చెల్లిని ఆస్తుల పేరుతో ఇబ్బందులు పాలు చేయడం సమంజసం కాదని పెద్దలుగా వారించవలసింది పోయి జగన్ రెడ్డికి మద్దతుగా షర్మిలమ్మ ను, దివంగత వైయస్సార్ గారి సతీమణి విజయమ్మను విమర్శించడం ఎంతవరకు సమంజసమో వారే గ్రహించాలని రాధాకృష్ణ అన్నారు. . మధ్యవర్తుల కారణంగా కుటుంబ సభ్యుల మధ్య దూరం మరింత పెరుగుతుంది తప్ప సమస్య పరిష్కారం కాదని రాధాకృష్ణ అన్నారు. జగన్ రెడ్డికి మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవాకులు చవాకులు పేలితే షర్మిలమ్మకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సూటిగా ఘాటుగా వారికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాధాకృష్ణ అన్నారు.

## ఖాజావలికి సంతాపం తెలిపిన ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 28**
గిద్దలూరు పట్టణంలోని పెద్ద కూరగాయల మార్కెట్ యూనియన్ ప్రెసిడెంట్ ఖాజావలి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల వైసిపి నాయకులు పీడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరిక

**పలమనేరు అక్టోబరు 28,(పెన్ పవర్)**
జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి నిబద్ధత,రాజకీయ చతురత,ఆడ పడుచులపై ఆయన చూపే చొరవ, బావితరాల భవిష్యత్తు కోసం ఆయన వేసే అడుగులు అలాగే ఇప్పుడు ఉన్న పరిస్థితులలో సమస్యలపైన ఆయన పోరాట పటిమ మరియు రాజకీయ చరిత్రలోనే పంచాయతీ రాజ్ శాఖలో జరగని అభివృద్ధి చేసి చూపిస్తున్న అలాగే ఆయనకు అప్పచెప్పిన శాఖలను పటిష్టంగా నడుపుతున్న తీరు ఇవన్నీ నచ్చి నమ్మకంతో ప్రజా నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ఆశా జ్యోతి,పేదల పెన్నిధి పవన్ కళ్యాణ్ పై నమ్మకంతో,రూరల్ మండల అధ్యక్షులు నాగరాజు మోతుకూరు ఆధ్వర్యంలో మరియు గంగవరం మండలం అధ్యక్షులు మంజులచంద్ర చొరవతో పలమనేరు రూరల్ మండలం జరువారిపల్లి పంచాయతీ కాపుపల్లి గ్రామం నుండి కుమార్, మరియు హేమంత్ కుమార్ లు జనసేనలో చేరడం జరిగింది.ఈసందర్భంగా ఇరువురికీ కండువా కప్పి నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ఉపాధ్యక్షులు భువనేశ్వరి మాధవ, జనసేన సీనియర్ నాయకులు రామచంద్ర మరియు జనసైనికులు పాల్గొన్నారు.




# ప్రత్యేక పంచాయతీ మా హక్కు







**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 28**
కనపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాలను,కనపర్తి పంచాయతీ నుండి వేరుచేసి మా నాలుగు గ్రామాలకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని గత 29 సంవత్సరాలుగా అధికారులను వేడుకుంటున్నా మాగోడు పట్టించుకునే వారే లేరని తోపుపాలెం ,గోవిందరాజుల పట్టపుపాలెం, మేకల సోమయ్య వారి పట్టపు పాలెం,పల్లె పాలెం గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియాను కలిసి వినతి పత్రం అందజేశారు.మాకు న్యాయం చేయాలని గోడు వెళ్ళబోసుకున్నారు. వెనకబడిన తరగతులు, మైనారిటీలు ఉండే ఈ నాలుగు గ్రామాల ప్రజలను సామాజికంగా ఆర్థికంగా బలహీనపడెలా చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం తమకు రాజకీయ ఎదుగుదల లేకుండా తీవ్ర అన్యాయం చేసిందని, ప్రత్యేక పంచాయతీ కొరకు 29 ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఏ ఒక్క అధికారి కూడా తమకు న్యాయం చేయటం లేదని కలెక్టర్ కు విన్నవించుకున్నారు.గత ప్రభుత్వం జీవో నెంబర్ 226 లో 13 /1/ 2020లో ప్రత్యేక పంచాయతీకి అనుమతి ఇచ్చిన, 30/3 /2021న 226 జీవోను హైకోర్టు రద్దు చేసిందని ఇదంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు పాలనకు నాంది అని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా మా నాలుగు గ్రామాలను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసేలా జీవో ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వించుకుంటున్నామని,మా భావితరాల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం అండగా ఉండేలా చర్యలు చేపట్టాలని నాలుగు గ్రామాల ప్రజలు వేడుకున్నారు.

## పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 28**
గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న అనంత లక్ష్మి పదవీ విరమణ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని వారి దంపతులకు పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సురక్షిత ప్రాంతాల్లో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలి

### పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమన



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

దీపావళి సందర్భంగా విక్రయించే బాణాసంచా దుకాణాలు సురక్షిత ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని పొదిలి పోలీసు సభ్యుని స్పెక్టర్ సోమవారం సాయంత్రం ఆయన స్థానిక విశ్వనాధపురం లోని బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్సై వేమన మాట్లాడుతూ దీపావళి పండుగను అన్ని వర్గాలు ఆనందంగా జరుపుకోవాలని కోరారు బాణాసంచా దుకాణదారులు నియమ నిబంధనల మేరకు విక్రయాలు జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు గట్టి కృషి చేయాలి

### ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు గట్టి కృషి చేయాలని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి కోరారు సోమవారం రాత్రి ఆయన వెలుగొండ ప్రాజెక్టు సందర్శించేందుకు వెళుతూ మార్గమధ్యంలోని పొదిలిలో కొద్దిసేపు ఆగారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాగుంట శ్రీనివాసరెడ్డి అపూర్వ స్వాగతం పలికారు ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ రాష్ట్రంలోని చంద్రబాబు నాయకత్వంలో గల ప్రభుత్వం పేద బలహీన బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హుల దరిచేరేలా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు చూడాలన్నారు తెలుగుదేశం పార్టీ లో కార్యకర్తలకు, పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే నాయకులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని మా గుంట స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏరిక్షన్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ లక్ష్మి

**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 28**



యర్రగొండ పాలెం టీడీపీ నియోజకవర్గం ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబుని పార్టీ కార్యాలయం డేట్టోల్ బానేగా స్వస్థ ఇండియా సార్ప్స్ – గ్రామాలయ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ లక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి ఎరిక్షణ్ బాబుని సన్మానించారు. ఆ సంస్థ జిల్లాలో చేయుచున్న కార్యక్రమ వివరాలను మరియు పశ్చిమ ప్రాంత మండలాలు యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు, పెద్దారవీడు, దోర్నాల మండలంలో 100 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి విద్యార్థులకు డేటాల్ స్కూల్ హైజిన్ ఎడ్యుకేషన్, హ్యాండ్ వాష్ పరిసరాల పరిశుభ్రత,కార్యక్రమం ను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. టీచర్ కరుక్యులం అదేవిదంగా స్టూడెంట్ వర్క్ బుక్స్ గురించి వివరించారు.

## మహిళా బాస్కెట్ బాల్ విజేత క్విజ్ కాలేజి

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

క్విజ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాల మహిళల బాస్కెట్‌బాల్ జట్టు జే ఎన్ టి యు కె టోర్నమెంట్‌లో మెరుపు వేగంతో ప్రైజు గెలుపొంది క్విజ్ విద్యా సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారు. క్విజ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల మహిళల బాస్కెట్‌బాల్ జట్టు అక్టోబర్ 27, 2024న జరిగిన జేఎన్టీయూకే అంతర్గత బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో మూడవ స్థానం సాధించింది. వారి అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా జట్టుకు ట్రోఫీ అందచేశారు. ఈ సందర్భంగా, క్విజ్ కళాశాల చైర్మన్ డా. ఎన్ఎస్ సూర్య క్షితిజ్ చక్రవర్తి, ఉప చైర్మన్ డా. ఎన్ఎస్ శ్రీ గాయత్రి, ప్రిన్సిపల్ డా. యేవీ హనుమంతరావు, క్రీడాకారులను, కోచింగ్ సిబ్బందిని అభినందించారు. వారి నిబద్ధత,టీమ్‌వర్క్ ఈ కీలక మైలురాయికి చేరుకోవడంలో కీలకమైన పాత్ర పోషించాయని అభినందించారు.




# పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావుకు ఘన సన్మానం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 28**

మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గా సాధారణ బదిలీల్లో భాగంగా పెద్ద దోర్నాల పంచాయతీ కార్యదర్శి గా నియమితులైన శివ కోటేశ్వరరావును మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ క్రమంలో పెద్ద దోర్నాల గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ 2014వ సంవత్సరంలో తను ఉద్యోగ బాధ్యతలు స్వీకరించానని చిన్న దోర్నాల పంచాయతీ సెక్రటరీగా తొలుత ఉద్యోగ ప్రస్థానం మొదలైందని పెద్ద దోర్నాల మండలం తో తనకు ఎనలేని అనుబంధం ఉందని తెలియజేశారు, మండలంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలుతనను గత ఐదు సంవత్సరాలు మండలంలో విధులు నిర్వహించిన అనుభవం తనకుందని తెలియజేశారు, పంచాయతీలో సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి



తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరు హారిక, ఉపాధ్యాయులు, కరుణాకరన్, సన్నిధి కిరణ్ కిషోర్ కుమార్, మందగిరి వర్ధన్, వార్డు



మెంబర్లు రామసుబ్బారెడ్డి, జబ్బార్, గ్రామపంచాయతీ సిబ్బంది, మిద్దె రంగస్వామి, పందిటి కిషోర్, పందిటి రవికుమార్, పందిటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబరు 8నుండి 15వరకూ ప్రజాసమస్యలపై జరిగే క్యాంపెయిన్ జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లాకార్యదర్శి వాడ గంగరాజు పిలుపు




**పలమనేరు అక్టోబరు 28,(పెన్ పవర్):**

సిపిఎం చిత్తూరుజిల్లా 14వ మహాసభలు చిత్తూరు నగరంలో భారీస్థాయిలో విజయవంత మయ్యాయని సోమవారం పట్టణంలో ని సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. ఈమహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రెండవ సారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ.. మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సమీక్ష చేసి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం చేయడం జరిగింది. జిల్లాలో ప్రధానంగా రైతులు సమస్యలపైన కార్మికుల సమస్యల పైన,మహిళలపై దాడులకు వ్యతిరేకంగా, దళితులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా అనేక రకాల పోరాటాలు నిర్ణయించడం జరిగింది.పలమనేరు ప్రాంతంలో కూడా దళితులపై దాడులు భూకబ్జాలు జరిగినప్పుడు పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన రెవెన్యూ సమస్యలు కోసం గ్రామ సర్వే వాటిని సమగ్రంగా నిర్వహించాలని మహాసభ డిమాండ్ చేసిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా రైతాంగ వ్యతిరేక కార్యక్రమాలపై నవంబర్ 8నుండి 15 వరకు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జిల్లాలో విస్తృతంగా క్యాంపియన్ చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అధికార యంత్రాంగం పేదల భూములకు సరైన రికార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అనేక రకాల సమస్యలపై తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటానికి పదును పెడుతున్నామని భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అధికార యంత్రాంగం కూడా ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈవిలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, ఓబులురాజు, భువనేశ్వరి లు పాల్గొన్నారు. మహాసభల్లో నూతన కమిటీ ఎన్నిక జిల్లా కార్యదర్శిగా వాడ గంగరాజు,జిల్లా కమిటీ సభ్యులుగా కె.సురేంద్రన్,ఓబుల్ రాజు,గిరిధర్ గుప్తా, షకీలా,భువనేశ్వరి లు ఎన్నికయ్యారు.

# అప్పు తీసుకున్న పాపానికి కౌలుభూమి లాక్కున్నారు?

### న్యాయం చేయాలంటూ యు.హెచ్.ఆర్.యఫ్ ఛైర్మనును కలసిన మునిరాజ

**పలమనేరు అక్టోబరు 28,(పెన్ పవర్):**

అప్పు తీసుకున్న పాపానికి,నా స్వంత రూము,కౌలుభూమి సైతం లాక్కున్నారని పెద్దపంజాణి మండలం, బట్టందొడ్డి పంచాయతీ,గడ్డూరు కు చెందిన మునిరాజ సోమవారం చౌడేపల్లి లోని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ కార్యాలయంలో యునైటెడ్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్యను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా డాక్టర్ పైడి అంకయ్య మాట్లాడుతూ..అప్పు ఇచ్చేటప్పుడు ఖాళీప్రామిసరీ నోట్ల పై, ఖాళీ నాన్ జుడీషియల్ స్టాంపులపై సంతకాలు చేయించుకొని అధిక వడ్డీలు వసూలు చేయడం నేరంగా అవుతుందని,అలాగే సదరు సర్వే నెంబర్ 500/2బి కి సంబందించి కొనుగోలు పత్రాలు ఉత్తరాది గీత పేరున ఉంటే కురబ వెంకట్రమణకు ఎలా చెందుతాయని,కురబ వెంకట్రమణ వద్ద కొనుగోలు పత్రాలు ఉంటే వాటిని భహిర్గతం చేయాలిగాని యం.యల్.ఎ మనుషులం,భూమి వద్దకు వస్తే అంతుచూస్తాం అంటూ బెల్లం వెంకట్రమణ అనే కురబ వెంకట్రమణ వ్యక్తి ఇతరులచే చరవాణి ద్వారా బెదిరించడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. అంతే కాకుండా రౌడీషీటర్లు,పెద్దమనుషులతో ఉత్తరాది హరిప్రసాద్ బట్టందొడ్డికి వస్తే అంతు చూస్తాననడం పిరికిపంద చర్య అని, అతనే కాకుండా వాళ్ళ భార్య నాగరత్న ప్రభుత్వ ఉద్యోగము చేస్తూ,వడ్డీవ్యాపారము చేస్తుందని,ఆవిడ చలమంగళంలో ఏ.యన్.యం గా విధులు నిర్వహిస్తూ,అక్కడ కూడా వడ్డి వ్యాపారం చేస్తుందని,ఈ విషయం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారులకు పిర్యాదు చేస్తున్నామని,అంతే కాకుండా



బెల్లం వెంకట్రమణ అను వ్యక్తి,నాగరత్నలు ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని, ఈ విషయంపై భహిరంగంగా వందరూపాయల నాన్ జుడీషియల్ స్టాంపు పైన ఏ.యన్.యం అఫిడవిట్ ఇవ్వగలదా ? అంటూ సవాల్ విసరాడు,అంతే కాకుండా వీళ్ళ ఆస్తులు,వడ్డికిచ్చినప్పుడు ఖాళీ ప్రామిసరీ నోట్లు,ఖాళీ నాన్ జుడీషియల్ స్టాంపులు గత రెండుమూడు రోజుల క్రితం ఇంటి నుండి వేరేచోటికి మార్చిన ఆధారాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ విధముగా అతను ఎంతమందిని మోసం చేశాడో ఒక్కొక్కరే మావద్దకు వస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమస్య పైన చిత్తూరు జిల్లా కలెక్టర్ కు,జిల్లా యస్పి కి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పిర్యాదు చేస్తూ,అలాగే ఉత్తరాది గీత కొనుగోలు చేసిన పొలం లాక్కోవాలని చూస్తున్నాడు కాబట్టి నేషనల్ కమీషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ అధికారులకు పిర్యాదుచేయనున్నట్లు ఆయన తెల్పారు.

# మైనర్లు వాహనాలు నడపరాదు

### వాహనాలు నడిపే మైనర్లపై కేసులు నమోదు -12 వాహనాలు పట్టివేత- జరిమానా విధింపు

### మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు

### మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్



**కొమరోలు, పెన్ పవర్ అక్టోబర్ 28.**

మైనర్లు వాహనాల నడపరాదని, నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే మైనర్ల పై కేసులు నమోదు చేస్తామని కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ మైనర్లను హెచ్చరించారు. సోమవారం కొమరోలు లోని నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటుచేసిన వెహికల్ చెకింగ్ కార్యక్రమంలో ద్విచక్ర వాహనాలు నడిపే మైనర్లను అదుపులోకి తీసుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. 18 సంవత్సరాల వయసు నిండని మైనర్లు వాహనాలు నడపరాదని ఆయన తెలిపారు. నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపే మైనర్ల పై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వటం కూడా చట్టరీత్య నేరమని అందువల్ల వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు చెందిన తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరిస్తూ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆ సందర్భంగా మైనరు నడిపే 12 వాహనాలకు జరిమానా విధించారు. మరొక పర్యాయం వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లపై కేసు నమోదు చేసి వారి వాహనాలను సీజ్ చేస్తామని ఆయనసరించారు. ఆ కార్యక్రమంలో పలువురు పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి హల్చల్ చేసే వారిపై ప్రత్యేక నిఘా

### అర్ధ రాత్రి ఆగడాలకు చెక్

### మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

అర్ధరాత్రి బర్త్ డే కేక్ కటింగ్ పేరుతో డిజేలు పెట్టి డాన్స్ లు వేస్తూ ప్రజా శాంతికి భంగం కలిగించే వారి పైన చట్ట పరముగా కఠిన చర్యలు తీసుకోబడునని రౌడీయిజముతో చేసిన చిన్న సంఘటనైనా తీవ్రముగా పరిగణించి వారిపై చట్ట పరముగా కఠిన చర్యలు తీసుకొని అటువంటి వారిపై రౌడీ షీట్లు తెరవబడునని,వారిపై నిరంతరముగా పోలీసు నిఘా ఉంటుందని ఒంగోలు సబ్ డివిజన్ పోలీసు అధికారి ఆర్.శ్రీనివాస రావు తెలిపారు. మోటార్ వాహన చట్టము ప్రకారము మోటార్ సైకిల్లాకు ఉండవలసిన సైలెంసర్లు మార్పిడి చేసి వాహనాలను నడిపి శబ్ద కాలుష్యం చేసే వారిపై చట్ట ప్రకారము కఠినముగా చర్యలు ఉంటాయి. పగలైన,రాత్రి అయిన మైనర్లు వాహనములు నడిపి పోలీసు వారికి పట్టుబడితే వారిపైన, వారి తల్లిదండ్రుల పైన వారికి వాహనములు ఇచ్చిన వారిపైన చట్ట ప్రకారము చర్యలు తీసుకోబడునన్నారు. కొప్పోలు ఫ్లై ఓవర్ వద్ద కొంత మంది యువకులు మోటార్ సైకిల్స్ తో రేసింగ్ చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చాయని అటువంటి వారి మోటారు సైకిళ్ళు సీజ్ చేస్తామని,వారిపైన మోటారు వాహన చట్టము క్రింద, క్రిమినల్ ఆక్ట్ ప్రకారం చర్యలు వుంటాయన్నారు.వాహనదారులు (మోటారు సైకిల్స్ ఇతర వాహనములు) మోటారు సైకిళ్ళు పైన, ఇతర వాహనాల పైన విదించబడిన ఈ చలానా అపరాధ రుసుమును మీసేవ లో చెల్లించాలన్నారు లేని యెడల వారిపై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకొంటామని తెలిపినారు. ఎవరి వాహనము పై ఈ చలానా పెండింగ్ వున్నది తెలుసుకోవాలంటే మీకు దగ్గరి లోని పోలీసు స్టేషన్ ను సంప్రదించి కాని, మీసేవ సెంటర్ లో కానీ వాహన రిజిస్ట్రేషన్ నెంబర్ చెప్పి తెలుసుకోవచ్చున్నారు. లేదా ఈ చలానా ఫర్ సిటిజెన్ యాప్ లోనైనా వెరిఫై చేసుకోవచ్చునని ఒంగోలు సబ్ డివిజన్ పోలీసు అధికారి , ఆర్.శ్రీనివాస రావు తెలిపారు.

## బెల్టు షాపుపై ఎక్సైజ్ అధికారుల దాడి

### 152 మద్యం బాటిళ్ల స్వాధీనం





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 28**


పొదిలి ఎక్సైజ్ అధికారులు అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఒక దుకాణం పై దాడి జరిపి 152 మద్యం బాటిళ్లను పట్టుకున్నారు అలాగే బెల్టు షాపు నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నామని పొదిలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అరుణకుమారి చెప్పారు సోమవారం సాయంత్రం పొదిలిలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఇనిస్పెక్టర్ అరుణ కుమారి దాడికి సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు కొనకనమిట్ల మండలంలోని మునగపాడు గ్రామంలో అక్రమంగా బెల్టు షాపు నిర్వహిస్తున్నారనే సమాచారంతో దాడి జరిపి, బెల్టు షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నామని, అతని నుండి 152 మద్యం బాటిల్లను స్వాధీన పరుచుకోవడం జరిగిందని ఎక్సైజ్ సీఐ అరుణకుమారి చెప్పారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని, నిందితుడిని స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ అరుణకుమారి తెలిపారు.

# అలుపెరగని యోధులు ట్రాఫిక్ పోలీసులు

## ఎండైనా వానైనా ట్రాఫిక్ నియంత్రణ వారి లక్ష్యం

## దుమ్ము, ధూళి లెక్కచేయని ట్రాఫిక్ సిబ్బంది



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ ను సమర్థవంతంగా అమలు చెయ్యాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయుటకు ప్రజలు, వాహనదారులు అందరూ సహకరించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తరచూ డ్రంకన్ - డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది నిరంతరం నగరంలో తిరుగుతూ ట్రాఫిక్ ను నియంత్రించాలని ఆదేశాలు జారీ చేశారు ఒంగోలు పట్టణంలో ట్రాఫిక్‌ను సులభతరం చేసి, రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ సోమవారం ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ఎండలో నిలబడి దుమ్ము, ధూళి లెక్కచేయకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎండ తీవ్రతలో కూడా తప్పనిసరిగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, అత్యవసర కార్యకలాపాలు సాఫీగా సాగుటకు ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు.ట్రాఫిక్ సంబంధించిన కేసు వివరాలను ఎప్పటికప్పుడు రికార్డ్స్ లో నమోదు చేయాలన్నారు.ట్రాఫిక్ నియమాలను అతిక్రమించే వారితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారిని అవగాహన చేయించడంపై దృష్టి పెట్టాలని, స్కూల్ జోన్లు, హాస్పిటల్ జోన్లలో వాహనాలు వేగం తగ్గించడం, హెల్మెట్ ధరించడం,ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించడం వంటి రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని, వాహనాలను తనిఖీ చేయాలని, డ్రంకన్ - డ్రైవ్ నిర్వహించాలని, రాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్ చేసే ఆకతాయిలపై ప్రత్యేకంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కూడా నిరంతరం నగరంలో తిరుగుతూ ట్రాఫిక్ ను నియంత్రించాలని జిల్లా ఎస్పీ ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రజలకి మెరుగైన సేవలందించాలని సూచించారు. బాగా విధులు నిర్వహించిన సిబ్బందికి రివార్డ్స్ ప్రకటిం చారు. వాహనదారులు సిగ్నల్ వద్ద సహనం వహించి గ్రీన్ సిగ్నల్ ఉన్న ప్పుడు మాత్రమే రోడ్డును దాటాలన్నారు.సిగ్నల్ జంప్ చేసి వేరే పక్క గ్రీన్ సిగ్నల్ ఉన్నవారికి ఇబ్బంది కలిగించకుండా బాధ్యతాయుతంగా ఉంటూ, సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ట్రాఫిక్ ఎస్సైలు కోటయ్య, నజీర్ బాషా, శ్రీనివాసరావు, మాల్యాద్రి ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా, నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయించే వారిపై చట్ట ప్రకారం చర్యలు

*బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.*

*పిల్లలు బాణాసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలి*

*విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా: సీఐ*




**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 28**

దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించి టపాసులు విక్రయించినా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్ పేర్కొన్నారు. బాణసంచా విక్రయాలు లైసెన్సు కల్గిన వారు ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి ఉండాలని, బాణసంచాలు , పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదని, శాశ్వత %ఇ% తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలని, బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోని విక్రయించుకోవాలన్నారు. షాపుల వద్ద మండే స్వభావం కల్గిన వస్తువులు ఉంచరాదని, నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని, ఆ పరిసరాల్లో ఏమి చేయాలో ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలన్నారు. చిన్న పిల్లలను బాణా సంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచుకోరాదన్నారని, లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలన్నారు బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ సురేష్ హెచ్చరించారు. అక్రమంగా తయారయ్యే టపాసులు, సరఫరా, విక్రయాలు చేసే వారిపై వారిపై నిఘా ఉంచాలని, టపాసుల స్టాల్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతర తనిఖీలు నిర్వహించి మతాబుల దుకాణాల వద్ద భద్రత చర్యలను ఎప్పటికపుడు పరిశీలిస్తూంటా మని తెలిపారు ముందస్తు జాగ్రత్తలు వల్లనే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. దీపావళి పర్వదినాన్ని మండలం ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సాధ్యమైనంతవరకు కాలుష్యరహిత టపాసులనే కాల్చాలని, టపాసులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని, సిల్క్ వస్త్రాలు ధరించవద్దని, అదేవిధంగా ప్రజలకు, రోడ్డు వెంబడి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా టపాసులు కాల్చాలని తెలియజేశారు. ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని సీఐ సూచించారు.

## ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టాలి






**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 28**

ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలి:ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు.ప్రజా ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు 71 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి,వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు,భర్త/అత్తారింటి వేధింపులు,జాబ్ మోసాలు, భూ వివాదాలు ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులను ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని1 .తనకు ఫ్లిప్ కార్డ్ నుండి కాల్ చేసి, స్విఫ్డా కారు వచ్చిందని, కారు లేక డబ్బులు కావాలా అని అడుగుగా తాను డబ్బులు కావాలని అడిగినట్లు,వారు బ్యాంకు డీటెయిల్స్, ఆధార్, పాన్ నెంబర్,ఫోటో అడిగినారు. వారు ఫీజు నిమిత్తం డబ్బులు చెల్లించాలని అడుగుగా ఫోన్ పే ద్వారా విడతల వారిగా రూ.1,64,000/- డబ్బులు కట్టించుకొని కారు,డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్లు నాగులుప్పలపాడు మండలానికి చెందిన వ్యక్తి పిర్యాదు. 2 .చీటి పాట పేరుతో తన వద్ద నుండి చీమకుర్తికు చెందిన ఒక వ్యక్తి 5 లక్షల గల రెండు చీటిలు కట్టించుకొని (ఫోన్ పే ద్వారా) చివరకు డబ్బులు చెల్లించకుండా కట్టిన డబ్బులు అడుగుతుంటే ఇవ్వడంలేదని ఒంగోలుకు చెందిన భాదితురాలు పిర్యాదు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్, డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, ఎస్సీ ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు,ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తానా,సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకై 2000 కోట్లు తక్షణమే నిధులు కేటాయించాలి

### ఎం రమేష్ బాబు సిపిఐ



**దొనకొండ అక్టోబర్ 28 పెన్ పవర్**

స్థానిక మండల కేంద్రంలో తహసిల్దార్ కర్యాలయంలోసోమవారం తహసిల్దార్ రమాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు.వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకై 2000 కోట్లు తక్షణమే నిధులు విడుదల చేయాలని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ట్ శంకుస్థాపన జరిగి 30 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పూర్తి కాకపోవడం పాలకులకు జిల్లా మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం తుది దశకు చేరిందని వెంటనే 2000 కోట్లు నిధులు కేటాయించి, ప్రాజెక్ట్ బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి ముంపు గ్రామాలను ఖాళీ చేయించి ప్రాజెక్టులో నీరు నింపాలని ఆయన కోరారు. సిపిఐ విజ్ఞప్తి మేరకు రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు సందర్శనకు రావటం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పశ్చిమ ప్రకాశం వరప్రదాయని అయినా వెలుగొండను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దొనకొండ మండల కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో కెనాల్స్ ను తవ్వి చిన్న కాలువల ద్వారా నీటిని దిగువకు విడుదల చేసే విధంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, సిపిఐ దర్శన్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కూరేటి బాలయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామాంజి, సిపిఐ దొనకొండ నాయకులు బి.మరియదాసు, సిహెచ్ లక్ష్మీదేవి, ఏసులు, కందుల పెద్ద బాలయ్య, బెజవాడ ముసలయ్య, పదరా పెద్ద వెంకటయ్య, బెజవాడ అంకయ్య, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### అర్బన్ సీఐ పి రమేష్



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 28**

దీపావళి పండుగను పట్టణ ప్రజలు ఆనంద ఉత్సవాల మధ్య సుఖ సంతోషాలతో తగు భద్రత చర్యలు పాటిస్తూ పర్యావరణానికి హాని కలగకుండా జరుపుకోవాలని అర్బన్ సీఐ పి రమేష్ ఆకాంక్షించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శబ్ద కాలుష్యం సృష్టించే బాణాసంచాకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వపరమైన అనుమతులు లేకుండా ఏ ఒక్కరు పట్టణంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయరాదని ,అలా చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనుమతులు పొందిన దుకాణదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, దుకాణాల వద్ద తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో తోపుడుబండ్ల మీద అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు.

## తెలుగు దేశ ప్రభుత్వం తోనే ముస్లింల అభివృద్ధి అన్ని విధాల సాధ్యం

### రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ స్పష్టం




**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 28**

రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వంతోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ విభాగపు అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ చెప్పారు సోమవారం సాయంత్రం ఆయన పొదిలిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు అలాగే ముస్తాక్ అహమ్మద్ శాలువా, పూలదండలతో సత్కరించారు ఈ సందర్భంగా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముస్లిం వర్గాలు విజయవంతం చేయాలని కోరారు అలాగే పొదిలిలోని ముస్లిం వర్గాల సమస్యల్ని, పొదిలిలో షాది ఖానా నిర్మాణపు సమస్యల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి, సమస్యలు పరిష్కరించే విధంగా గట్టి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిసార్ట్ లను తనిఖీ చేసిన ఎస్సై వెంకటేశ్వర్లు





**వేటపాలెం , పెన్ పవర్, అక్టోబర్ 28**

నేర నిరోధక చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు సోమవారం తన పరిధిలోని బీచ్ రిసార్ట్స్,లాడ్జీలలో తనిఖీలు నిర్వహించారు.రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రిసార్ట్స్,లాడ్జీల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గుర్తింపు కార్డు లేకుండా ఎవరికి రూములు ఇవ్వవద్దని,తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై చెప్పారు.